RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

## విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 154 పేజీలు - 08 వెల - 02/- ఆదివారం 27 ఏప్రిల్ 2025

## విద్వేష రాజకీయాలకు ప్రేమతోనే మా సమాధానం

- యువత రాజకీయాల్లోకి రావాలి
- అప్పుడే దేశ ప్రగతి ముందుకు సాగుతుంది
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో రాహుల్
- రాహుల్‌కు ఘనంగా స్వాగతం పలికిన సిఎం తదితరులు



## ఇస్రో సెమీక్రయోజెనిక్ ఇంజిన్ హాట్ టెస్ట్ విజయవంతం



**అక్షర వేదం/తమిళనాడు, ఏప్రిల్ 26:** తమిళనాడులోని మహేంద్రగిరి వద్ద ఇస్రో ప్రొపల్సన్ కాంప్లెక్స్ (ఐపిఆర్‌సి) వద్ద స్వల్పకాలిక సెమీ క్రయోజెనిక్ ఇంజిన్ హాట్ టెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించినట్టు ఇస్రో వివరాలు 2లో

## యువతకు ఉపాధి అవకాశాల వృద్ధికి ప్రభుత్వ కృషి

- యువజనులకు కని విని ఎరగని అవకాశాలకు ఇదే తరుణం
- 15వ రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోడీ
- రిక్రూట్లకు 51 వేల పైచిలుకు నియామక పత్రాలు పంపిణీ

**అక్షర వేదం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 26:** ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల వృద్ధి కొనసాగేలా తన ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నదని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖల్లో రిక్రూట్లకు 51 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేసిన అనంతరం 15వ రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, యువజనులకు కనివిని ఎరగని అవకాశాల కల్పనకుఇదే తరుణమని అన్నారు. భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) చెప్పిందని, ప్రతి రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని మోడీ తెలియజేశారు. ఆటోమొబైట్, పాదరక్షల పరిశ్రమల్లో ఉత్పత్తి,



ఎగుమతి కొత్త రికార్డులు సృష్టించాయని, భారీ సంఖ్యలో ఉపాధి కల్పించాయని మోడీ వెల్లడించారు. తన ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పుల గురించి ప్రధాని వివరాలు 2లో






## అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన

- రికార్డు స్థాయిలో 20వేల కోట్లతో రైతు రుణమాఫీ
- నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువవికాసం
- పెట్టుబడులను ఆకర్శించేలా కార్యక్రమాలు
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో సిఎం రేవంత్

**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్ 26:** సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామని అన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు- రూ.500 బోనస్ ఇస్తున్నాం. పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతల, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. బహుళత్వం- వైవిధ్యం, వివరాలు 2లో

## నేడు వరంగల్‌లో బిఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక

- భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు
- 25 లక్షల మంది వస్తారని పార్టీ వర్గాల అంచనా
- కెసిఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి
- కొత్త చరిత్ర సృష్టిస్తుందని అంటున్న కెటిఆర్



**అక్షర వేదం/హైదరాబాద్,26:** వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆదివార్ వరంగల్ సమీపం లోని ఎల్కతుర్తిలో జరుగనుంది. దీనికోసం బిఆర్ఎస్ భారీగా ఏర్పాట్లుచేసింది. దాదాపు 25 లక్షల మంది జనం వస్తారని అంచనా వేస్తున్నారు. అధికారం కోల్పోయాక, పార్లమెంటు ఎన్నికల్లో బోర్లా పడ్డ తరవాత జరుగుతున్న సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్ఈ అధినేత కెసిఆర్ గత కొంతకాలంగా ఫామ్‌హౌజ్‌కే పరిమతం అయ్యారు. ఈక్రమంలో ఆదివారం నాటి సభలో కెసిఆర్ ఏం సందేశం ఇస్తారన్నది ఆసక్తిగా వివరాలు 2లో

## కర్రెగుట్టలో గర్జించిన తుపాకులు

- ఎదురు కాల్పుల్లో 28 మంది మావోల హతం?



**అక్షర వేదం/ములుగు,ఏప్రిల్26:** తెలంగాణ -ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలో కేంద్ర పారామిలటరీ బలగాల నేతృత్వంలో ఐదు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. మావోయిస్టు మోస్ట్ వాంటెడ్ కీలక నేతలు హిడ్మా, దేవా టార్గెట్‌గా జరుగుతున్న వివరాలు 2లో

## సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి

- తెలంగాణ చరిత్రలో కీలక అభివృద్ధి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్ 26:** సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు కేంద్ర జలవనరుల శాఖ అనుమతి ఇచ్చిందని.. ఇది తెలంగాణ ఇరిగేషన్ చరిత్రలో లాండ్ మార్క్ డెవలప్‌మెంట్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఏడాదిన్నర కృషి ఫలించిందన్నారు. ఇరిగేషన్ శాఖలో ఇది ముందడుగని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు చాలా కాలంగా గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గోదావరి నదీ జలాలలో 68 టీఎంసీలు.. 8 లక్షల ఎకరాలకు ఉపయోగమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో మేడిగడ్డ కూలిపోయిందని.. సీతమ్మ సాగర్ నిలబడుతుందా అని కేంద్రం అడిగిందన్నారు. సీడబ్ల్యూసీకి అన్ని వివరాలు పంపితే అప్పుడు అప్రూవల్ ఇచ్చారని వెల్లడించారు. పోలవరం బ్యాక్ వాటర్ విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. ముంపు నష్టం.. ప్రొ-టె-క్షన్ వాల్ కోసం కేంద్రం నిధులు ఇవ్వాలని అడిగామని.. అందుకు కేంద్రం కొంత అనుకూలంగా ఉందని తెలిపారు. కృష్ణా జలాల వాటాలో తెలంగాణ రైతులకు వివరాలు 2లో



## బిఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై కేసు

- తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు

**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్ 26:** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిలు నకిలీ వీడియోలను విడుదల చేశారని.. వారిపై చర్యలు వివరాలు 2లో

## గులాబీమయమైన ఓరుగల్లు

- రజతోత్సవ సభకు సిద్ధమైన ఎల్కతుర్తి
- భారీగా ఏర్పాట్లు చేసిన బిఆర్ఎస్ శ్రేణులు



**అక్షర వేదం/వరంగల్,ఏప్రిల్26:** వరంగల్ నగరం గులబీమయంగా మారింది.ఎక్కడ చూసినా గులాబీ జెండాలు రెపరెపలాడు తున్నా యి. ఉద్యమ పార్టీగా ఆవిర్భవించి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 14 ఏళ్ల పాటు- సుదీర్ఘంగా పోరాటం చేసి.. ఎన్ని అవమానాలు ఎదురైనా.. ఉద్యమమే ఊపిరిగా.. రాష్ట్రాన్ని సాధించుకోవాలన్న కసితో పోరాడి చివరకు తెలంగాణ రాష్ట్ర సమితి అనుకున్నది సాధించింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27వ తేదీన కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించారు. ఈ గులాబీ పార్టీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఇక, 2022లో టీఆర్ఎస్‌ను కేసీఆర్.. భారత రాష్ట్ర సమితిగా మార్చారు. ప్రస్తుతం ప్రతిపక్ష హోదాలో ఉన్న ఈ కారు పార్టీ ఆవిర్భవించి 27 నాటికి 25 ఏళ్లు పూర్తి చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో రజతోత్సవ సభను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ వేదికగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి మండలంలో ఆదివారం వివరాలు 2లో

## ఇస్రో సెమీక్రయోజెనిక్ ఇంజిన్ హాట్ టెస్ట్ విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించింది. గత మార్చి 28న మొదటి క్రయోజెనిక్ ఇంజిన్ హాట్ టెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించగా, ఇది రెండో టెస్ట్. సెమీక్రయోజెనిక్ ఇంజిన్ టెస్ట్ కార్యక్రమాన్ని పరీక్షించడంలో ఇదో మైలురాయిగా ఇస్రో అభివర్ణించింది. కేవలం 3.5 నిమిషాల వ్యవధిలోనే ఈ పరీక్ష జరిగిందని పేర్కొంది. అన్ని యాంత్రిక వ్యవస్థలను పరీక్షించడమైందని తెలియజేసింది. ఈ సమయంలో ఇంజిన్ విజయవంతంగా ఇగ్నైట్ అయిందని, 60 శాతం తన పవర్ స్థాయిలో సక్రమంగా నిర్వహించడమైందని తెలిపింది. తక్కువ, ఎక్కువ ఒత్తిడితో టర్బో పంపులు పనిచే యడం, ప్రీబర్నర్, నియంత్రణ వ్యవస్థలు తదితర కీలకమైన వ్యవస్థలను నిర్వహించడం, ఇస్రో వివరించింది.

## పాకిస్తానీలు హైదరాబాద్ నుండి ఎక్కడున్నా వెళ్లిపోవాల్సిందే

- లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి
- పోలీస్ శాఖ ఆదేశాలు



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్ 26:** కేంద్ర హోంశాఖ ఆదేశాలతో పలు రాష్ట్రాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న పాకిస్థానీయులను గుర్తిస్తున్నారు. హైదరాబాద్లో ఉంటున్న నలుగురు పాక్ పౌరులకు పోలీసులు నోటీసులను అందజేశారు. వారు షార్టర్మ్ వీసాలతో ఉంటున్నట్లు గుర్తించారు. రేపటిలోగా హైదరాబాద్ విడిచి వెళ్లాలని ఆదేశించారు. హైదరాబాద్లో మొత్తం 213 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

## సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ ద్రోహం చేసిందని విమర్శించారు. తెలంగాణకు ఎక్కువ భాగం ఇవ్వాలని ట్రిబ్యునల్ ముందు వాదిస్తున్నా మన్నారు. అంతరాష్ట్ర సమస్యలపై ప్రభుత్వం సీరియస్‌గా వర్కౌట్ చేస్తోందన్నారు. ఎన్డీఎస్ఏ నివేదికపై బీఆర్ఎస్ మాట్లాడే తీరు ఖండిస్తు న్నామన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర తాము ప్రాజెక్ట్ మొదలుపెట్టామని.. బీఆర్ఎస్ తమకు పేరు వస్తుందని రీడిజైన్ చేసి... లక్షన్నర కోట్లకు పెంచారని అన్నారు. కాళేశ్వరం కట్టిన డబ్బు బీఆర్ఎస్ వాళ్ళ జేబులో నుంచి కట్టలేదన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ తాకట్టు- పెట్టి మరీ కట్టారని మండిపడ్డారు. వాళ్ళే కట్టారు.. వాళ్ల హయంలోనే కూలిందని అన్నారు. ఎన్డీఎస్ఏ రిపోర్ట్ చూస్తే ఎంత దుర్మారం చేశారో అర్థం అవుతోందన్నారు. ఎన్డీఎస్ఏ రిపోర్ట్‌లో విషయాలు తెలంగాణ ప్రజలు గుర్తించాలని అన్నారు. ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి షిఫ్ట్ చేసి అన్యాయం చేశారని..ద్రోహం చేశారని మండిపడ్డారు. మేడిగడ్డనే కాదు.. సుందిళ్ళ, అన్నారం కూడా ప్రమాదంలో ఉందని ఎన్డీఎస్ఏ చెప్పిందని తెలిపారు. లక్ష కోట్లు- దోపిడి చేసిన వాళ్లకు ఎలాంటి శిక్ష వేయాలో ఆలోచించాలన్నారు. ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై సమిక్ష చేస్తామన్నారు. బీఆర్ఎస్ లాగా చిల్లర ఆలోచనలు తమకు ఉండవన్నారు. 'మీ సభ ఎప్పుడూ ఉందో ఎన్డీఎస్ఏకు ఏం తెలుసు. అబద్ధపు మాటలు ఆపండి. ఎన్డీఎస్ఏ సూచనలే మేము నమ్ముతాం' అని మంత్రి స్పష్టం చేశారు.

## బిఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై కేసు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవాలంటూ మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు. దీంతో గతేడాది మే 25న వారిద్దరిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే, తాజాగా ఈ కేసును కొట్టేయాలని కోరుతూ కెటిఆర్, జగదీశ్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.న్యాయస్థానం విచారణ చేపట్టగా.. వ్యక్తిగతంగా ఎవరినీ ఉద్దేశించి కెటిఆర్, జగదీశ్ రెడ్డిలు వ్యాఖ్యలు చేయలేదని.. రాజకీయ కక్షసాధింపులో భాగంగా కేసు నమోదు చేశారని..కాబట్టి ఈ కేసును కొట్టివేయాలని పిటిషనర్ల తరఫున న్యాయ వాది వాదనలు వినిపించారు. దీంతో పోలీసులు, తీన్మార్ మల్లన్నకు కోర్టు నోటీ-సులు జారీ చేసిందది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని వారిని ఆదేశించింది. తదుపరి విచారణ జూన్ 13కు హైకోర్టు వాయిదా వేసింది.



# విద్వేష రాజకీయాలకు ప్రేమతోనే మా సమాధానం

- యువత రాజకీయాల్లోకి రావాలి
- అప్పుడే దేశ ప్రగతి ముందుకు సాగుతుంది
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో రాహుల్
- రాహుల్‌కు ఘనంగా స్వాగతం పలికిన సిఎం తదితరులు



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్ 26:** విద్వేష రాజకీయాలకు ప్రేమే మా సమాధానమని రాహుల్ అన్నారు. హిందీలో ఓ స్లోగన్ తీసుకున్నాం.. విద్వేషం అనే బజార్ లో ప్రేమ అనే దుకాణం తెరిచా (నఫ్రత్ కే బజార్ మే.. మే.. మహబత్ కే దుకాన్) అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయిందన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని ఆకాంక్షించారు. అప్పుడే కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చి, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వంపై మండిపాటు- వ్యక్తం చేశారు. రాహుల్ మాట్లాడుతూ.. ' ప్రపంచ వ్యాప్తంగా రాజకీయాలు ఎంతో మారిపోయాయి. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు. విపక్షాలను అణగదొక్కడమే అధికార పార్టీకి పనైపోయింది. మీడియా స్వేచ్ఛకు సంకెళ్లు వేశారు' అంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు- రాహుల్ గుర్తు చేసుకున్నారు. పాదయాత్రకు ముందు చాలా ఆలోచించానని, అయితే, మొదలు పెట్టిన తర్వాత వెనకడుగు వేయలేదని అన్నారు. ఆ తర్వాత చాలా మంది తనతో కలిసి నడవడం మొదలు పెట్టినట్లు చెప్పారు. భారత్ సమ్మిట్-2025కు నిన్ననే రావాల్సి ఉండే.. కానీ, కాశ్మీర్ కి వెళ్లాను.. క్షమించండి.. ఈ సమ్మిట్ నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెప్పారు. ఇక, రాజకీయాల్లో కొత్త జనరేషన్ రావాలి.. ప్రజాస్వామ్య రాజకీయాలు ప్రపంచవ్యాప్తంగా మారిపోయాయి.. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు అని ఆయన తెలిపారు. ఇక, భారత్ జోడో యాత్రలో 4 వేల కిలోమీటర్లు నడిచా.. కన్యాకుమారి నుండి పాదయాత్ర మొదలు పెట్టా.. 10 రోజుల తర్వాత చూస్తే నాతో పాటు నడిచే వారి సంఖ్య పెరిగిపోయింది.. ఈ యాత్రలో ఎన్నో విషయాలు తెలుసుకున్నాను.. సగం దూరం నడిచేటప్పటికి నేను గతంలో లాగా లేను.. ప్రజలతో ఎలా మాట్లాడాలో.. వారి సమస్యలు ఎలా వినాలో నేర్చుకున్నా.. నేను గతంలో ఎప్పుడూ ప్రజలపై ఉన్న ప్రేమను వ్యక్తపరచలేదు అని రాహుల్ గాంధీ వెల్లడించారు. కానీ, ఈ పాదయాత్రలో నేను ప్రజలపై నా ప్రేమను వ్యక్త పరచగలిగాను అని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. నేను ఎప్పుడైతే ప్రజలపై నా ప్రేమను వ్యక్తపరిచానో అప్పటినుంచి అందరూ స్పందిస్తున్నారని తెలిపారు. యాత్రలో కొన్ని సార్లు స్టక్ అయ్యాను.. అప్పటి నుంచి నన్ను చాలా మంది ఇష్టపడటం మొదలు పెట్టారు.. ఓ చిన్న అమ్మాయి వచ్చి లవ్ యూ అని చెప్పింది.. ఆ తర్వాత నేను కూడా నా ఇష్టాన్ని ఎక్స్ ప్రెస్ చేస్తూ వచ్చాను అన్నారు. శుక్రవారం ప్రారంభం అయిన 100 దేశాలకు చెందిన 450 మంది ప్రముఖులు పాల్గొన్నారు. సమ్మిట్ చివరి రోజున ఈ గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అంతకు ముందు విమానాశ్రయంలో ఆయనకు సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు స్వాగతం పలికారు.

## అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన

(మొదటి పేజీ తరువాయి)

పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతున్నాయి. హెచ్ఐసీసీలో భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమ్మిట్ లో మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉంది.. తెలంగాణకు ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు.. అయితే, గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు.. అందుకే కాంగ్రెస్ పాలన మీద ప్రజలు ఎక్కువ నమ్మకాన్ని పెట్టు-కున్నారని తెలిపారు. ఇక, రూ. 20 వేల కోట్లు- రైతులకు రుణమాఫీ చేశాం.. దేశంలోనే ఇది పెద్ద నిర్ణయం.. రైతు భరోసా పేరుతో రూ. 12000 ఎకరాకు ఇస్తున్నాం.. ఉపాధి హామీ కార్డు దారులకు సాయం చేస్తున్నాం.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలోని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నాం.. లక్షల మంది రైతులను రుణ విముక్తుల్ని చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.అలాగే, రైతులు మద్దతు ధర కోసం గతంలో ఆందోళనలు చేసేవారు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కానీ, మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్దతు ధరతో పాటు- ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం.. ఇక, ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో విద్యార్థులది కీలక పాత్ర పోషించారని చెప్పుకొచ్చారు. కానీ, వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం.. 5 లక్షల యువతకు రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నాం.. ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకుని దాని ప్రకారం ముందుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ విధానం అని రేవంత్ రెడ్డి వెల్లడించారు.తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ-ఏర్పాటు- చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించాం.. దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టు-బడులు తెచ్చాం.. మహిళలను కోటీ-శ్వరులను చేయడమే మా అజెండాగా పెట్టు-కున్నాం.. మహిళా పారిశ్రామిక వేత్తలను బడా పారిశ్రామిక వేత్తలుగా చేయాలని ఆలోచనతో ముందుకెళ్తున్నాం..ఆర్టీసీలో మహిళలు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం.. రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు పరిధి పెంచాం.. ఏడాదిలో రూ. 1000 కోట్లు- ఖర్చు చేశాం.. మూసి నదిని పునరుజ్జీవం చేసేందుకు కృషి చేస్తున్నాం.. మూసి పెద్ద ఎట్రాక్షన్ కాబోతుందని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.

## యువతకు ఉపాధి అవకాశాల వృద్ధికి ప్రభుత్వ కృషి

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తావిస్తూ, దేశీయ జల మార్గాల ద్వారా సరకుల రవాణా 2014లోని 18 మిలియన్ టన్నుల నుంచి 145 మిలియన్ టన్నులకు పెరిగిందని, జాతీయ జలమార్గాలు ఐదు నుంచి పదికి, వాటి నిడివి 2700 కిమీ నుంచి 5000 కిమీకి చేరుకున్నాయని తెలియజేశారు. వృద్ధి సమ్మిళితం కావడమే భారీ హైలైట్ అని, మహిళల భాగస్వామ్యం ప్రతి రంగంలో పెరిగిందని ప్రధాని చెప్పారు. ఈ ఏడాది యుపిఎస్‌సి పరీక్షలో ఐదుగురు అగ్రశ్రేణి అభ్యర్థుల్లో ముగ్గురు మహిళలని, 90 లక్షల స్వయంసహాయక బృందాలు (ఎస్‌హెచ్‌జిలు)లో పది కోట్ల మందికి పైగా మహిళలు పని చేస్తున్నారని ఆయన తెలిపారు. భారత మహిళా శక్తి అధికార యంత్రాంగం నుంచి రోదసి, వైజ్ఞానిక రంగాలలో కొత్త పుంతలు తొక్కుతున్నదని, గ్రామీణ మహిళల సాధికారతపై కూడా ప్రభుత్వం దృష్టి కేంద్రీకరిస్తోందని ఆయన చెప్పారు. ఈ దశాబ్దంలో టెక్నాలజీ, డేటా, ఆవిష్కరణల రంగాల్లో భారత వృద్ధికి యువత దోహదంచేసిందని, రియల్ టైమ్ డిజిటల్ లావాదేవీల్లో దేశం అగ్రగామిగా ఉందని మోడీ తెలియజేశారు. దేశ నిర్మాణానికి యువత చురుకుగా తోడ్పడుతుండగా దేశం శీఘ్రగతిన అభివృద్ధి చెందుతున్నదని, ప్రపంచ వేదికపై గుర్తింపు పొందుతోందని ఆయన తెలిపారు. దేశంలోని యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు వృద్ధి చెందేందుకు తన ప్రభుత్వం ప్రతి ఒక్క చర్యా తీసుకుంటున్నదని మోడీ చెప్పారు. స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి పథకాల గురించి ప్రధాని ప్రస్తావిస్తూ, అవి యువతకు కొత్త అవకాశాలు సృష్టిస్తున్నాయని, వారి ప్రతిభ ప్రదర్శనకు బహిరంగ వేదిక అవుతున్నాయని తెలిపారు.

## కర్రెగుట్టలో గర్జించిన తుపాకులు

(మొదటి పేజీ తరువాయి)



ఈ ఆపరేషన్‌లో మూడు రాష్ట్రాల నుంచి 20 వేల మందికి పైగా బలగాలు పాల్గొన్నాయి. ఈ క్రమంలోనే శనివారం ఉదయం కర్రెగుట్టలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మరణించారని ప్రచారం సాగుతోంది. అయితే, ఈ విషయాన్ని ఇంకా అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. కర్రెగుట్టలో సుమారు వెయ్యి మంది మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. గుట్ట సమీపంలోని ప్రజలు బయటకు రావద్దని ఇప్పటికే ఆంక్షలు విధించారు. ఇక మావోయిస్టుల కోసం రాత్రి పగలు అనే తేడా లేకుండా డ్రోన్ల సాయంతో ఏజెన్సీని భద్రతాబలగాలు జల్లెడ పడుతు న్నాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని గిరిజనులు భయాందోళనలకు గురవుతున్నారు. కాగా, భద్రతా సిబ్బందికి 8 హెలికాప్టర్ల ద్వారా ఆయుధాలు, భోజనాలు, నీటిని సరఫరా చేస్తున్నారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని ఉసురు పోలీసుస్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట అడవుల్లో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. అడవుల్లో వరుసగా ఐదో రోజు గాలింపు చర్యలు కొనసాగు తున్నాయి. ఎదురుకాల్పుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. పక్కా సమాచారం తో మావోయిస్టుల కోసం భదత్రాబలగాలు విస్తృతంగా ఈ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి. గంజపర్తి, నంబి, పూజారికాంకేర్, భీమవరంపాడు, కస్తూరిపాడు ప్రాంతాల్లో వ్యాపించిన కర్రెగుట్ట అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. గల్గామ్ కొండపై జరిగిన ఐఈడీ పేలుడులో ఒక డీఆర్జీ జవాన్ గాయపడ్డాడు. నాలుగు వైమానిక దళ హెలికాప్టర్లతోనూ భద్రతా బలగాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. దీంతో కర్రెగుట్ట అడవుల సమీప గ్రామాల్లో అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. రోజంతా కాల్పులు, బాంబు పేలుళ్ల శబ్దాలు వినిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

## నేడు వరంగల్‌లో బిఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక

(మొదటి పేజీ తరువాయి)

ఆమరింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వరంగల్ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఓరుగల్లు వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులతో పాటు తెలం గాణ సబ్బండ వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్యనేతలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అయితే, ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలు ఆవిష్కరించి కదలి రావాలని కేటీఆర్ సూచించారు. పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక సభ కావడంతో, సభకు హాజరయ్యే వారు గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి సభకు తరలి రావాలనే ఉత్సాహం ప్రజల్లో పెద్ద ఎత్తున కనిపిస్తుంది.. వారందరినీ సమన్వయం చేసుకుని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు. పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు తరలి వచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలు కట్టు-కుని ఉత్సాహంగా బయలుదేరాలని కేటీఆర్ సూచించారు. ఇక, ఎండల వల్ల ఇబ్బంది లేకుండా ప్రతి బస్సులో మంచి నీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు-, భోజన వసతులకు సంబంధించిన ఏర్పాట్లు- చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కిండ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ సూచించారు. తెలంగాణ నలువైపుల నుంచి తరలి వచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే రూట్ మ్యాప్ పంపించాం.. దానికి అనుగుణంగానే ఆయా రూట్లలో సభ స్థలికి చేరుకోవాలన్నారు. సభా ప్రాంగణానికి 30 కిలోమీటర్ల దూరం నుంచి రోడ్లపై ఎక్కడ వాహనాలు నిలపరాదు.. నేరుగా సూచించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొని వాహనాలను నిలపాలి.. అనేక ప్రాంతాల్లో పార్టీ వాలంటీ-ర్లు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశర చేయడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. చారిత్రక సభలో కేసీఆర్ ప్రసంగంపై అన్ని వర్గాల్లో పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొంది.. రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## గులాబీమయమైన ఓరుగల్లు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించబోతున్నారు. ఈ రజతోత్సవ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కారు పార్టీ.. తన బలం, బలగాన్ని అధికార పార్టీకి మాత్రమే కాకుండా దేశమంతా మరోసారి చూపించాడా నికి సిద్ధమైంది. ఇందు కోసం 1,213 ఎకరాల విస్తీర్ణంలో సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మరో 154 ఎకరాల్లో ప్రధాన వేదికను సిద్ధం చేశారు. సుమారు 500 మంది ముఖ్య నేతలు కూర్చునేలా భారీ వేదికను తయారు చేశారు. అలాగే, వాహనాల పార్కింగ్ కోసం 1,059 ఎకరాల్లో విశాలమైన స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీ కేటాయించింది. అలాగే, సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు- చేశారు. సుమారు 10 లక్షల వాటర్ బాటిల్స్, 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు-, 6 అంబులెన్స్‌లు, 12 వైద్య శిబిరాలు, 1,200 తాత్కాలిక మరుగుదొడ్లను కూడా ఏర్పాటు- చేశారు. ఇక, పార్కింగ్ కోసం 2,000 మంది వాలంటీ-ర్లు నిరంతరం విధులు నిర్వహించనున్నారు. అంతేకాదు.. విద్యుత్ సమస్య రాకుండా 250 జనరేటర్లను ఏర్పాటు- చేశారు. ఇక, ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలి రానున్నారని పార్టీ నేతలు తెలియజేస్తున్నారు. అందుకు తగ్గట్టు-గానే.. 3000 ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకుంది. ఈ బస్సులే కాకుండా.. డీసీఎంలు, ట్రాక్టర్లు, కార్లు, వ్యాన్లు ఇలా వేల సంఖ్యలో ప్రైవేట్ ట్రావెల్స్‌లతో జనాలను వరంగల్ సభకు తరలించనున్నారు.అయితే, చాలా రోజులుగా ఫామ్ హౌస్ కే పరిమితమైన గులాబీ దళపతి కేసీఆర్ చేయబోయే ప్రసంగం గురించి రాష్ట్ర ప్రజలు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలన, పథకాల అమలు, కాంగ్రెస్ నేతల విమర్శలు ఇలా అన్నింటిపై ఆయన ఎలా రియాక్ట్ అవుతారోనని అందరు ఎదురు చూస్తున్నారు. రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేసేలా, భవిష్యత్తులో పార్టీ అనుసరించాల్సిన ప్రణాళికలను కూడా ఇదే వేదిక నుంచి కేసీఆర్ వివరించే అవకాశం ఉందని సమాచారం.

# మల్దకల్ గ్రామంలో ఉష్ణోగ్రతలు గణనీయం



**అక్షర వేదం/మల్దకల్ ఏప్రిల్ 26:** సమ్మర్ సీజన్ ప్రారంభమై మల్దకల్ గ్రామంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. వేసవి తీవ్రత రోజు రోజుకు మరింత అధికమవుతూ, గ్రామ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. గడచిన కొన్ని రోజులుగా తీవ్ర వేడి కారణంగా జనజీవనం స్తంభించిపోయినట్టు కనిపిస్తోంది. బయట కార్యకలాపాలను తగ్గించుకుంటున్నారు. అధికారులు ప్రజలకు తరచుగా జాగ్రత్తలు సూచిస్తూ, తగినంత నీరు తీసుకోవాలని, అవసరమైతేనే బయటకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సీ.ఎం.ఆర్.ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ



**అక్షర వేదం/పెద్దపెల్లి:** జూలపల్లి మండల కేంద్రంలోని A1 గోల్డెన్ ఫంక్షన్ హాల్లో శనివారం రోజున మండలానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 66 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు (?66,07,656/–) రూ.ల విలువ గల చెక్కులను అలాగే 84 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్దిదారులకు ?20,10,000 /– లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణి అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు ...ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, మండల పార్టీ అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, లబ్దిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పాల్గొన్నారు.

# డిగ్రీలో ఫెయిలైన విద్యార్థులకు జేఎన్టీయూ హైదరాబాద్ నుండి శుభవార్త




**అక్షర వేదం/హైదరాబాద్ :** వివిధ కోర్సుల్లో బ్యాక్‌లాగ్‌లు ఉన్న విద్యార్థుల కోసం ఒక స్పెషల్ సప్లిమెంటరీ పరీక్షలను (వన్ టైమ్ ఛాన్స్) నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ ప్రకటించింది. ఈ పరీక్షలు 2025 మే మరియు జూన్ నెలల్లో జరగనున్నాయి. ఈ అవకాశం కోర్సు వ్యవధి పూర్తి చేసి, డిగ్రీ పొందడానికి అవసర మైన క్రెడిట్స్ సాధించలేని విద్యార్థుల కోసం ఉద్దేశించబడింది. JNTU announces One Time Chance (Special Supplementary) exams for failed students in all courses దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థులు జేఎన్టీయూ అధికారిక వెబ్‌సైట్ www.jntuh.ac.in ని సందర్శించి, అవసరమైన వివరాలను నమోదు చేయాలి. పరీక్ష ఫీజు ప్రతి సబ్జెక్ట్‌కు (థియరీ/ప్రాక్టికల్) రూ. 400/–గా నిర్ణయించబడింది, మరియు ఇంటర్నల్ మార్కుల మెరుగుదల కోసం CBT పరీక్షకు రూ. 350/– అదనంగా చెల్లించాలి.విద్యార్థులు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ బ్యాక్‌లాగ్‌లను క్లియర్ చేసి డిగ్రీ పూర్తి చేయాలని యూనివర్సిటీ సూచించింది. మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌లోని నోటిఫికేషన్‌ను చెక్ చేయండి.

# పహాల్గాం మృతులకు నివాళు లర్పించిన కార్మిక సంఘాల నేతలు

**అక్షర వేదం/8 ఇంక్లైన్ కాలనీ:** కాశ్మీర్ లోని పహాల్గం దగ్గర జరిగిన హింసాత్మక ఘటనలో అమరులైన వారికి సింగరేణి రామగుండం టూ ఏరియాలో ఉన్నటువంటి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి సభను నిర్వహించారు.ఈ సభకు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై మృతుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. దేశ భద్రతకు మద్దతుగా నిలచి, కలసికట్టుగా అహింసా మార్గంలో ముందుకు సాగాలని కార్మిక నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సహాయ కార్యదర్శి,సీహెచ్పీ ఫిట్ కార్యదర్శి సెగ్గెం శంకర్,సీఐటీయూ వెంకటయ్య,టీబీజీకేఎస్ సత్యం,ఐఎన్టీయూసీ నవీన్, మరియు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సర్జరీ విజయవంతం చేసిన వైద్య బృందానికి అభినందనలు: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**అక్షర వేదం/పెద్దపల్లి:** క్లిష్టమైన సర్జరీని విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ అభినందిస్తూ,పెద్దపల్లి పట్టణానికి చెందిన ఒక మహిళకు ఆరు నెలల క్రితం సీజరియన్ జరిగిందని,అప్పటి నుండి ఆమె అప్పెండిక్స్ తో బాధ పడుతుందని,శుక్రవారం ప్రైవేట్ ఆసుపత్రిలో ఫిజిషియన్ ను సంప్రదించగా ఇది అప్పెండిక్స్ అని చెప్పడము జరిగింది.ఈ క్రిటికల్ కండిషన్ లో ఆ మహిళ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ఏప్రిల్ 25న రావడం జరిగిందని,వెంటనే మహిళను చూసి అడ్మిట్ చేసుకొని,ఏప్రిల్ 26న డా.సాయి ప్రసాద్,జనరల్ సర్జన్,డా.అమరసింహ రెడ్డి లాప్రోస్కోప్ సర్జన్ డా.కె.శ్రీధర్, సూపరింటెండెంట్,డా. స్వాతి,డా.భవాని కలిసి ఆ మహిళకు లాప్రోస్కోప్ సర్జరీ విజయవంతంగా చేశారని తెలిపారు.ఈ శస్త్ర చికిత్సను విజయవంతగా నిర్వహించిన డాక్టర్ల బృందాన్ని,ఆసుపత్రి సిబ్బందిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు,శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని,అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# మల్దకల్ గ్రామం మల్డకల్ మండలం శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల పూజలు



**అక్షర వేదం/మల్దకల్ ఏప్రిల్ 26:** నడిగడ్డలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఆది శిలాక్షేత్రమైన మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి నేతృత్వంలో ఆలయ అర్చకులు, వాల్మీకి పూజారులు భక్తులకు స్వామివారి అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కీర్తిశేషులు కుమ్మరి కంటయ్య కుమారుడు కుమ్మరి నరసింహులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించిన కుమ్మరి నరసింహులుకు దేవస్థానం తరపున స్వామివారి శేష వస్త్రం, చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు భక్తులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో మద్దిగట్ల, మోజర్ల గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణుల పాదయాత్ర

- మహాత్మా గాంధీ శాంతి, అహింస మార్గంలో ముందుకు నడవాలి
- భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది

**అక్షర వేదం/వనపర్తి :** జై బాపు ,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం పెద్దమందడి మండలం మద్దిగట్ల మోజర్ల గ్రామాలలో పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ గారు, పెద్దమందడి మండల్ ఇంచార్జ్ కొంకి వెంకటేష్ హాజరైనారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూగత 11 సంవత్సరాలుగా బిజెపి పాలనలో దేశం 50 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలు దేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని కాంగ్రెస్ పార్టీ సాధించిన అభివృద్ధిని బిజెపి పార్టీకి కొనసాగించడం చేతకాక దేశంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టి అశాంతిని పెంచి ఓట్లు దండుకుంటూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందని అన్నారు. గాంధీ కుటుంబానికి ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చిన మేధావులను ప్రధాన మంత్రులను చేసిన ఘనత గాంధీ కుటుంబానికి దక్కుతుందని అన్నారు.బిజెపి నాయకులు ఎన్ని కుట్రలు చేసినా ప్రపంచంలోనే ఎంతో గొప్పదైన అంబేద్కర్ గారు రాసినభారత రాజ్యాంగం స్ఫూర్తితో మహాత్ముడు బోధించిన సత్యం, అహింస మార్గంలో నడిచి తిరిగి అధికారంలోకి వచ్చి భారతదేశంలో మళ్లీ సంక్షేమ పాలన అందిస్తామని సమ సమాజాన్ని నిర్మిస్తామని అన్నారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్యం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ ,పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గట్టు దయాకర్, పెద్దమందడి మండల్ మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు మద్దిగట్ల మాజీ సర్పంచ్ చెన్నకేశవులు మాజీ ఉపసర్పంచ్ శివరాజ్ మద్దిగట్ల మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య గౌడ్ మోజర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు రఘు మా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్ , కృష్ణ, బుచ్చిలింగం, నాగన్న, లక్ష్మీ కాంత్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ మన్యం, గట్టు రమేష్, గట్టు ధనంజయ్ ,జనం పల్లె మన్యం, కానాపల్లెశేఖర్, గట్టు కొండన్న, నరసింహ,రాములు యాదవ్, దాసరి రమేష్, వెంకటన్న,గట్టు విజయ భాస్కర్, గట్టు కిరణ్, అంజి, శివ తదితరులు పాల్గొన్నారు.




# పాక్ ఉగ్రవాదుల దాడికి నిరసనగా బంద్ పిలుపు విజయవంతం





**అక్షర వేదం/పెద్దపెల్లి:** జమ్మూకాశ్మీర్ లోనీ పహల్గామ్ లో హింసాత్మకమైన సంఘటన ఉగ్రవాదుల దాడికి నిరసనగా హిందూ ఐక్య వేదిక సుల్తానాబాద్ మున్సిపాలిటీ కూకట్ల నాగరాజు అధ్వర్యంలో బంద్ పిలుపుకు స్వచ్ఛందంగా వర్తక, వ్యాపారులు దుకాణాలు,మార్కెట్,పెట్రోల్ బంక్, వివిధ రకాల సంఘాలు,వాకర్స్ అసోసియేషన్, మత సంఘాలు,అన్ని రాజకీయ పార్టీలు,హిందూ బంధువులు,ప్రజలు స్వచ్ఛందంగా అందరూ పాల్గొని బంద్ పిలుపు విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో పాల్గొని సంఘీభావం తెలపడానికి వచ్చిన బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి,బిజెపి జాతీయ నాయకులు ఎస్.కుమార్,గుర్రాల మల్లేశం,మిట్టపల్లి ప్రవీణ్ పాల్గొని ఆర్టికల్ 370 రద్దు తరువాత శాంతి భద్రతలతో అభివృద్ధి పథంలో వెళుతున్న దేశంలో అలజడి రేపడానికి కేవలం హిందువులు అనే కారణం చేత కొంతమంది మతోన్మాద టెర్రరిస్టులు కాశ్మీర్లో హిందువులను క్షుణ్ణంగా తనకి చేసి మరీ కాల్చి చంపడం జరిగింది.ఈ హింసాత్మకమైన సంఘటనలో బలయిన హిందువుల ఆత్మ శాంతి కోరుతూ..అమరులైన భారతీయులకు నివాళి అర్పించారు.ఈ బంద్ పిలుపు విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలుపుకుంటున్నము. అలాగే ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫలించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పోరాటం

- పెద్దపల్లి జిల్లాలో ఎయిర్ పోర్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే యోచనలో ఎయిర్ ఫోర్స్ అథారిటీ
- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చొరవతో చిగురించిన ఆశలు



**అక్షర వేదం/పెద్దపెల్లి:** నిర్మించాలని స్థల సేకరణ పై రి సర్వే చేయాలని గత పది రోజుల క్రితం కేంద్ర పౌర విమానయానా శాఖ మంత్రి కి వినతి.వెంటనే స్పందించిన ఎయిర్ ఫోర్స్ అథారిటీ నిన్న ఎయిర్పోర్ట్ భూములను పరిశీలించారు.రీ సర్వే ఆశలతో రెండు దశాబ్దాల కల నెరవేరబోతుంది.అంతర్గాం మండల కేంద్రంలోని టెక్స్టైల్ భూములను ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అథారిటీ ఉన్నతాధికారులు పర్యటించారు.ఎయిర్పోర్ట్ ప్రతిపాదిత స్థలాన్ని సందర్శించారు.గతంలో సమర్పించిన భూ రికార్డుల ఆధారంగా ఆ స్థలాన్ని పరిశీలించారు.సమీపంలోని రైల్వే ట్రాక్ రాజీవ్ రోడ్డు కనెక్టివిటీ ఇరువైపులా పట్టణాలు తదితర అంశాలపై రెవెన్యూ అధికారులతో చర్చించారు.అక్కడి నుండి బసంత్ నగర్ ఎయిర్పోర్ట్ భూములు పరిశీలించారు.ఎయిర్పోర్ట్ నిర్మాణం ఎంతో అవసరం కాగా అంతర్గాం,బసంత్ నగర్ కేంద్రాల్లో దానిని ఎక్కడ నిర్మిస్తారనే ల్యాండ్ మార్క్ వంటి అంశాలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఏఏఐ అధికారులు తీసుకు వెళ్తామన్నారు.అతి త్వరలో ప్రతిపాదిత స్థలాన్ని గుర్తించి ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు దిశగా అడుగులు వేయనున్నట్లు సమాచారం.రామగుండం ప్రాంతంలో ఎయిర్ పోర్ట్ చేస్తే ఉమ్మడి కరీంనగర్ జిల్లా తో పాటు జగిత్యాల జిల్లా వాసులకు సేవలు అందుబాటులోకి రానున్నాయి.ముఖ్యంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతం కావడం తో వివిధ రాష్ట్రాలకు చెందిన ఉద్యోగులకు రవాణా సౌకర్యం మెరుగుపడనుంది.భూములను పరిశీలించిన వారిలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అథారిటీ ప్రతినిధులతో పాటు రాష్ట్ర ల్యాండ్ రికార్డ్స్ పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య,అంతర్గాం తాసిల్దార్ రవీందర్ పటేల్ ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంకుల రాములు పార్థివ దేహానికి నివాళులర్పించిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్

**అక్షర వేదం/వనపర్తి :** పెద్దమందడి మండలం మోజర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంకుల రాములు మరణ వార్త గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, పెంకుల రాములు పార్థివ దేహం పై కాంగ్రెస్ జెండా కప్పి, పూలమాలవేసి నివాళులర్పించారు. పెంకుల రాములు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ,వార్డ్ మెంబర్ గా కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పెంకుల రాములు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెంకుల రాములు కుటుంబానికి ఎల్లవేళలా అండగా నిలబడుతుందని ధైర్యంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారుకార్యక్రమంలో పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఏసి సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్ ,వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్యం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ ,పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గట్టు దయాకర్, పెద్దమందడి మండల్ మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, మోజర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు రఘు మా రెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ మన్యం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గట్టు రమేష్, గట్టు ధనంజయ్ ,జనం పల్లె మన్యం, కానాపల్లెశేఖర్, నరసింహ,రాములు యాదవ్, దాసరి రమేష్, వెంకటన్న,శివ పాల్గొన్నారు.



# భూ సమస్యలు శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం




**అక్షర వేదం/కొయ్యూర్ :** మల్హర్ మండలం కొయ్యూర్ రైతువేదికలో జరిగిన భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భూ భారతి చట్టం ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల హక్కులు కల్పనకు భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, ధరణి పోర్టల్లో సమస్యలకు పరిష్కారం కాకుండా పెండింగ్ ఉన్నాయని, అలాంటి అన్ని సమస్యలు భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించబడతాయని,భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ సేవ ద్వారా సమాచారం తీసుకోవచ్చు , సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ లో ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్ పై ప్రత్యేక దృష్టిసారించారన్నారు. ప్రతి ఏడాది డిసెంబర్ 31న భూ భారతి చట్టంలోని నిబంధనల ప్రకారం భూ రికార్డులను అప్డేట్ చేస్తామన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకర్లు రుణాలు అందచేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదాబైనామాకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ సమగ్రమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.న్యాయసహాయం అవసర మైత ఈ చట్టంతో భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని తద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ఉంటాయని అన్నారు. ధరణి నుంచి కొత్త పోర్టల్ భూ భారతికి మారుతున్నందున ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లడానికి పైలెట్ స్టడీ క్రింద రాష్ట్రంలో 4 మండలాలు ప్రభుత్వం ఎంపిక చేసి రైతు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే నెలలో జిల్లా నుండి ఒక మండలాన్ని పైలెట్ గా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకోనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, తహసిల్దార్ రవికుమార్, సింగిల్ విండో చైర్మన్ మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడిలో మరణించిన మృతుల కుటుంబాలకు ఘన నివాళులు



**అక్షర వేదం/కోరుట్ల ఏప్రిల్ 26:** మెట్ పల్లి పట్టణంలోని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసములో కాశ్మీర్ పహల్ గావ్ లో భారతీయ పౌరులపై ఉగ్రవాదుల దాడిలో మరణించిన కుటుంబాలకు ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు.అనంతరం రెండు నిమి షాలు మౌనం పాటించారు ఈ సంద ర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడు తూ జమ్మూ కాశ్మీర్లో ప్రజలపై ఉగ్రవా దుల దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.మతోన్మాదులు పర్యాట కు లను కాల్చి చంపడం హేయమైన చర్య అని అన్నారు. ప్రపంచ దేశాలు భారత దేశంపై సంఘీభావం ప్రకటించడం పట్ల భారతదేశం శాంతి యుత వాతావర ణంలో ప్రజలను కేంద్ర ప్రభుత్వం ఉగ్రవా దులను గుర్తించి కఠినంగా శిక్షించి మరొక సారి ఇలాంటి దాడులు జరగకుండా పటి ష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మృతిచెందిన కుటుంబాలకు సానుభూ తి తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్ ప ల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షు లు ఖుతుబ్ పా షా, కాంగ్రెస్ పార్టీ ఫి షర్మేర్ స్టేట్ జనరల్ సెక్రెటరీ రుత్త నారాయణ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రెటరీ అందె మారుతి బాపూజీ,ఇబ్రహీపట్నం యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ నల్లూరి సా గర్,కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ జా ఫర్, బైండ్ల శ్రీకాంత్, మామిడి రాజశేఖర్ రెడ్డి, ఇప్పపల్లి గణేష్ గౌడ్,తోగిటి నాగరా జ్, మొగలి రాజేందర్,కోరే రాజ్ కుమార్, చౌదరి తదిరితలు పాల్గొన్నారు

# అందరికోసం న్యాయ విజ్ఞాన సదస్సులు

**• సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు**

**అక్షర వేదం/కోరుట్ల ఏప్రిల్ 26:** సమాజం లోని అన్నీ వర్గాల ప్రజల కు న్యాయ విజ్ఞానం అందించేందు కే సదస్సులు నిర్వహిస్తున్నాం అని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు.శనివారం మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యం లో నిర్వహించిన సదస్సుకి ఆయ న ముఖ్య అతిథి గా హాజరు అయి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ న్యాయరంగా నికి సంబంధించిన జడ్జీలు,న్యాయ వాదులు,పోలిసులు కూడా నిత్య విద్యార్తులే నని ప్రతి ఒక్కరూ సబ్జె క్ట్ నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండా లని అన్నారు.ఈ సందర్భంగా సీని యర్ న్యాయవాదులు రాజ్ మ హ్మద్,జిల్లా వెంకటేశ్వర్లు,మగ్గిడి వెంకట నరసయ్య,కోటగిరి వెంక ట స్వామి,గడ్డం శంకర్ రెడ్డి, దయ్యా రాజారాం లు వివిధ సామాజిక అం శాలు,చట్టాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేష న్ అధ్యక్షులు కంతి మోహన్ రె డ్డి,ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖ ర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీ నివాస్, సంయుక్త కార్య దర్శి గజేల్లి రాందాస్ ,లోక్ అదాల త్ సభ్యులు వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనం ద్ గౌడ్,న్యాయవాదులు బోడ లక్ష్మ ణ్, బద్దం లక్ష్మారె డ్డి, దయాకర్ వ ర్మ, శేఖర్, నర్స య్య,గోపి, వెంకటే ష్,రాజేశ్వర్ గౌడ్ మెట్ పల్లి సీఐ అ నిల్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పా ల్గొన్నారు.**ర్యాంకర్ కు సన్మానం,,,** ఇటీవల వెలువడ్డ ఇంటర్మీడియట్ ఫలితల్లో రాష్ట్రస్థాయి రెండవర్యాం క్ సాధించిన న్యాయవాది మ్యాన నరహరి కూతురు మ్యాన ప్రహర్షిక మరియు తెలంగాణ మైనారిటీ హై స్కూల్ లో చదువుతూమంచి మా ర్కులు సాధించిన ముగ్గురు విద్యా ర్థుల్ని సీనియర్ సివిల్ జడ్జి శాలు వా కప్పి సన్మానించారు. అనంత రం ఆయన మాట్లాడుతూ, విద్యా ర్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్న త ర్యాంకులు సాధించాలని ఆకాం క్షించారు.




# కాటారంలో ఉన్న ఊర చెరువు శిఖం స్థలాన్ని దేనికి వాడుతారు




**అక్షర వేదం/కాటారం :** కాటారం సబ్ డివిజన్ కేంద్రంలోడివైఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ఆరోపణ, ఈ మధ్యకాలంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధి పనుల నిమిత్తం కోటి రూపాయల నిధులను కాటారం సబ్ డివిజన్ కి కేటాయించి గ్రామపంచాయతీ కేంద్రంగా శిలాఫలకాన్ని ఆవిర్భవించడం జరిగింది. దీని దృష్టిలో పెట్టుకొని మంత్రి కాటారం కేంద్రంగా ఉన్నటువంటి ఊర చెరువు హద్దులు దాటిన తర్వాత ఖాళీగా ఉన్న శిఖం భూమిని స్పోర్ట్స్ కాంప్లెక్స్ కానీ మినీ స్టేడియం కు గాని నూతన గ్రంథాలయ ఏర్పాటు కానీ ఉపయోగించలన్నారు స్థానిక సంబంధిత అధికారులు దానిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ పని నిమిత్తం ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా మినీ స్టేడియం లేక కాటారం ప్రాంత యువకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిని దృష్టిలో పెట్టుకొని కనీసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఉండాలనే సదుద్దేశంతోనే మంత్రి కోటి రూపాయల నిధిని కేటాయించారని మేము భావిస్తున్నామని దానికోసం కొంత స్థలాన్ని కేటాయించినట్టుగా వార్తలు వస్తున్నా పూర్తిస్థాయిగా దాన్ని నియమించినట్టుగా మేము భావించడం లేదని అందుకోసం నిధులు వృధా కాకుండా మినీ స్టేడియం కోసం గత ప్రభుత్వ హయాంలో కేటాయించిన 30 లక్షలు అలాగే మంత్రి కేటాయించిన కోటి రూపాయలు కాని ఆ స్థలానికి ఉపయోగించి స్థానికంగా రూమ్ రెంట్లు కట్టుకుంటూ ఉంటున్న పేద కుటుంబాలకు ఆ స్థలాన్ని కేటాయించాలని ఆరోపించారు. లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆ స్థలంలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం పోరాటంచేస్తామన్నారుతక్షణమే ఆ స్థలాన్ని ప్రభుత్వాధికారులు స్వాధీనం చేసుకొని దాని చుట్టూ పెన్షన్ ఏర్పాటు చేసి ఆ భూమిని ప్రభుత్వానికి ప్రజలకు ఉపయోగపడే విధంగా కాపాడే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో నాయకులు మేడిపల్లి సందీప్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఇసునం మహేందర్, మంతెన సుధాకర్, పాల్గొన్నారు.

# కట్టుకున్న భర్తను ప్రియుడి కోసం కాటికి పంపిన కసాయి భార్య...




**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జిల్లా :** జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలంలో బసాపురం శివారులో ఈ నేల 19 వ తేదీ గుర్తు తెలియని మృతదేహం లభ్యం కావడం గట్టు మండలం మధ్యలబండ గ్రామానికి చెందిన నర్సింహులుగా గుర్తించారు.ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ గౌడ్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు



చేపట్టగా ఆశ్చర్యకరమైన విషయాలు బయటకు వచ్చాయి. గట్టు మండలం మద్దుల బండ గ్రామానికి చెందిన నర్సింహులు కేటి దొడ్డి మండలం గంగనపల్లి కి చెందిన పద్మతో వివాహం జరిగే 12 సంవత్సరాలవుతుంది. ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్యాభర్తల మధ్య చిన్న తగాదాతో తన సొంత గ్రామమైన గంగనపల్లి గ్రామానికి చేరుకున్న పద్మ అదే గ్రామానికి చెందిన మామ వరుసైన అంజలప్పతో పరిచయం కాస్తా అక్రమ సంబంధానికి దారితీసింది. అక్రమ సంబంధం విషయం తెలుసుకున్న నరసింహులు అప్పుడప్పుడు భార్యతో గొడవ పడేవాడని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం రుచించని భార్య ప్రియుడితో కలిసి భర్తను చంపడానికి ప్రణాళిక రూపొందించారు.ఇందులో బసాపురం గ్రామానికి చెందిన గుంత గోవిందు, గుంత ఆంజనేయులు కు లక్ష రూ. లకు సుపారీ ఇచ్చాడు. నర్సింహులను గొంతు కోసి, పూడ్చిన శవం ఫొటోలను ప్రియుడు అంజలప్ప కు వాట్సప్ లో షేర్ చేసారు. చంపడానికి మాట్లాడుకున్న ఒప్పందం ప్రకారం అంజలప్ప గుంత గోవిందు, ఆంజనేయులకు డబ్బులు ఇవ్వకపోవడం అస్సలు విషయం బయటకి పొక్కడం, భార్యను పోలీసు తమదైనా శైలిలో విచారణ చేపట్టాగా అన్ని విషయాలు బయటకి వచ్చాయి. నాల్గురిని అరెస్ట్ చేసి వారి నుండి హత్యకు ఉపయోగించిన కత్తి నాల్గు సెల్ పొన్స్, ఒక వాహనం సిజ్ చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పీ మొగులయ్య మీడియా ముందు వెల్లడించారు.

# "అడ్మిషన్ల" కోసం "ఇంటింటి ప్రచారం"

**• మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల "సిబ్బంది" ఆచారం**



**అక్షర వేదం/కోరుట్ల ఏప్రిల్ 26:** "దోస్ట్" ద్వారా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు చేసుకోవాలని కోరుతూ ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య ఆధ్వర్యంలో శనివారం రో జున ఆ కళాశాల సిబ్బంది సంయుక్తంగా వెంకట్రావుపేట గ్రామంలో ఇంటింటి ప్ర చారం చేశారు.ఈ సందర్భంగా వెంకట్రా వుపేట ప్రధాన రహదారి,గ్రామపంచా యితీ కార్యాలయం, హనుమాన్ దేవా లయం తదితర ప్రాంతాల్లో గల ఇండ్లలో నికి నేరుగా వెళ్ళి,మెట్ పల్లి పట్టణంలో ని ప్రభు త్వ డిగ్రీ కళాశాలలో 2025-202 6 విద్యా సంవత్సరంలో బీ ఏబీ బీకాం (కంప్యూటర్) ప్రథమ సంవత్సరం కోర్సు లలో చేరాలని సిబ్బంది ప్ర జలకు సూ చించారు. ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన వి ద్యార్థులు,వొకేషనల్ కోర్సులో ఉత్తీర్ణ లైన వారు,ఇంటర్మీడియెట్ డ్రాప్ అవుట్స్ వంటి విద్యార్థులు మీ ఇంట్లో ఎవరైనా ఉన్నారా? ఉంటే మాత్రం మెట్ పల్లి ప్ర భుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని సూచిం చారు.ఈ కళాశాలలో చేరిన విద్యార్థు లకు ఎలాంటి ఫీజులు ఉండవని, కం ప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, క్రీడలు, ఉప కార వేతనాలమంజూరు,సాధారణ విజ్ఞాన పరీక్షల నిర్వహణ వంటి సౌక ర్యాలతో పాటు అనుభవం మరియు నెట్ ,సెట్,స్లెట్, పీ హెచ్ డి వంటి అధిక విద్యార్హతలు గల బోధకులు ఉన్నారని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసు కోవాలని మె ట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళా శాల బోధన బోధనేతర సి బ్బంది విద్యార్థులకు,వారి తల్లి దండ్రు లకు విజ్ఞప్తి చేశారు.గత కొన్ని సంవత్స రాల నుంచి మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో కళాశాల సిబ్బంది "దోస్త్" ద్వారా అడ్మిషన్ ల కోసం ఇంటింటి ప్రచారం చే యటం ఆనవాయితీగా వస్తోంది.ఈ ఇం టింటి ప్రచార కార్యక్రమంలో కళాశాల ప్రి న్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య, వైస్ ప్రిన్సి పాల్ తొంటి దేవన్న, కళాశాల కామర్స్ హెచ్ ఓ డి ఏ.మనోజ్ కు మార్, లెక్చర ర్లు గట్టయ్య,అంజయ్య,సత్తయ్య, రికార్డు అసిస్టంట్ వై.శ్రీనివాస్ పాల్గొన్నారు.వెంకట్రావు పేట గ్రామం లో "దో స్త్"ద్వారా అడ్మిషన్ల ల కోసం చేసిన ఇంటింటి ప్రచారనికి మంచి స్పందన లభించింది.

# మేఘన్న అభయస్తం భరోసా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**అక్షర వేదం/వనపర్తి :**వనపర్తి జిల్లా కేంద్రంలో 16 వ వార్డుకు చెందిన మలాన్ బి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి స్థానిక నాయకులు ఆవుల రాజు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమా చారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షు లు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది కాజమైనదిన్ మసూర్ అలీ జగదీష్ తరుణ్ జాకీర్ అందరు కలిసి మరణించిన మలాన్ బి మృతదేహానికి నివాళు లర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు

# మర్డర్ కేసు లో వీడిన మిస్టరీ, నలుగురు నిందితులు అరెస్ట్

**- అక్రమ సంబంధమే హత్యకి కారణమని తేల్చిన పోలీసులు**




**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జిల్లా:** 19-04-2025 రోజు మధ్యాహ్నం గట్టు మండలం బసాపురం శివారులో ఇంకుడు గుంతల కొరకు పనులు చేసే దగ్గర మట్టి కుప్ప నుండి దుర్వాసన వచ్చి పరిశీలించగా గుర్తు తెలియని శవం అనుమానస్పద స్థితిలో కనిపించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు.కేటీదొడ్డి మండలం బసాపురం శివారులో మృతి చెందిన వ్యక్తి మద్దెల బండ కుర్వ నర్సింహులు (28) భార్య పద్మమ్మ వరుసకు మామ అయినా అంజలప్పుతో వివాహేతార సంబధం పెట్టుకొని మరో ఇద్దరు సహాయంతో గొంతుకోసి హత్యకు పాల్పడినట్లు నిర్ధారించిన పోలీసులు వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు

# మేఘన్న అభయస్తం భరోసా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**అక్షర వేదం/వనపర్తి :** వనపర్తి పట్టణ కేంద్రంలో7వ వార్డుకు చెందిన వెంకటమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి స్థానిక మాజీ కౌన్సిలర్ నక్క రాములు వనపర్తి తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది కొమ్ము రాములు వార్డు ప్రజలు అందరు కలిసి మరణించిన వెంకటమ్మ గారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# ఇంటి పన్నుపై ఐదు శాతం రాయితిని సద్వినియోగం చేసుకోగలరు




**అక్షర వేదం/కోరుట్ల ఏప్రిల్ 26:** మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఆర్థిక సంవత్సరం 202 5-2026 ఇంటి పన్ను ఈనెల 30 తేది లోగా చెల్లించిన వారికి ఇంటి పన్ను పై ఐదు శాతం రాయితి కలదు.ఇట్టి అవ కాశంకు చివర మూడు రోజులు ఉన్నం దున వెంటనే చెల్లించి ఐదు శాతం రా యితిని సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని అన్నారు.మెట్ ప ల్లి పట్టణ మునిసిపల్ ప్రజలు ఈ 5 శాతం రాయి తీ ని సద్వినియోగం చేసుకొని లబ్ది పొం దాలని పట్టణ ప్రజలకు తెలియజేశారు.

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం





**అక్షర వేదం/కోరుట్ల ఏప్రిల్ 26:** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నా యకులు సాయి శ్రీనివాస హాస్పి టల్ ఫౌండర్ డాక్టర్ బెజ్జారపు శ్రీ నివాస్ నూతనంగా ఎన్నికైనటు వంటి టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్,ఉపాధ్యక్షులు జంగం విజయ్,సాజిద్ పాషా, కోశా ధికారి ఎస్.కె మక్సుద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఎం.డి సమియోద్దీన్ , కా ర్యవర్గ సభ్యులుషేక్ రఫీ ఉల్లా, పొనగానీ మహేందర్, బాసెట్టి హరీ ష్ ,యం.డి సోహెల్ ,ఎం.డి హైమ ద్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయి శ్రీనివాస హాస్పిటల్ మేనేజ్మెంట్ ఆవుట్ల ల క్ష్మణ్, మెట్ పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ యామ రాజయ్య తది తరులు పాల్గొన్నారు

# లక్కేపూర్ శివారులో గుర్తు తెలియని మహిళ మృతదేహం



**అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 26:** శనివారం ఉదయం కలకలం రేపిన గుర్తు తెలియని మహిళ మృతదేహం వివరాలు లభ్యమయ్యాయి.మంథని సీఐ బి.రాజు తెలిపిన వివరాల ప్రకారం మాసు సత్యనారాయణ అలియాస్ సతీష్, మాల,పెగడపల్లి,మండలం జైపూర్ జిల్లా మంచిర్యాల మాసు రమాదేవి 36గా పేర్కొన్నారు. 25-ఏప్రిల్-2025 ఉదయం 11:00 గంటల సమయంలో శెట్టిపల్లి గ్రామానికి వెళ్లి వస్తానని చెప్పి బయలుదేరినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.మృతురాలు ఇంట్లో నుండి వెళ్లి రాత్రి అయిన ఇంటికి రానందున శనివారం 26-ఏప్రిల్-2025 రోజున గుర్తుతెలియని మహిళా మృతదేహం లక్కేపూర్ గ్రామ శివారులో ఉన్నదని తెలియగా అతని బంధువులు వచ్చి చూసి మృతురాలిని ఫిర్యాది భార్యగా గుర్తించి,తన భార్యను హత్య చేసినారని నిర్ధారించుకొని తన భార్యకు పరిచయస్తుడైన లక్కేపూర్ గ్రామానికి చెందిన పండుగు మొగిలి పై అనుమానం ఉన్నదని ఫిర్యాదు చేశాడు. హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనదని మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రాజు తెలియజేశారు.

# సమాజాన్ని విస్మరించి పాలన చేస్తుండ్లు...

- జేఎన్‌టీయూపై మంథని ఎమ్మెల్యే ఆలోచన చేయాలే
- అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి
- పిల్లలు భవిష్యత్ గురించి ప్రభుత్వం ఆలోచించాలి
- మానిఫెస్టోను నమ్మే ప్రజలు అవకాశం ఇచ్చిండ్లు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**అక్షర వేదం/మంథని:** అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సమాజాన్ని విస్మరించి ప్రజాపాలన పేరుతో మోసం చేస్తూనే ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. గత వారం రోజులుగా రామగిరి మండలం సెంటనరీకాలనీలోని మంథని జేఎన్టీయూ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తమ హక్కుల కోసం చేస్తున్న దీక్షకు ఆయన మద్దతు తెలుపుతూ శనివారం దీక్షశిభిరాన్ని సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఎన్‌టీయూ కళాశాలలో అనేక ఏండ్లుగా పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల న్యాయబద్ధమైన కోరికలు నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జేఎన్‌టీయూలో పని చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నత విద్యను అభ్యసించి నిబంధనల ప్రకారమే పరీక్షలు రాసి వచ్చారే కానీ అనామకంగా రాలేదన్నారు. వివిధ కళాశాలలో 1100 మంది ఉన్నారని వారిని నిబంధనల పేరుతో ఇబ్బందులు పెట్టకూడదన్నారు. వివిధ కళాశాలల్లో సుమారు మూడువేలకు పైగా ఉన్న ఖాళీలను నిబంధనల ప్రకారం రెగ్యులర్ చేయాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోను నమ్మి ఉద్యోగులు, ప్రజలు అవకాశం ఇచ్చారనే విషయాన్ని గుర్తించాలన్నారు. అయితే ఇప్పటి వరకు మానిఫెస్టోలో ఒక్కటి కూడా అమలుచేయలేదని, కనీసం ఉన్నతంగా చదువుకున్న వారి భవిష్యత్ గురించైనా ఆలోచన చేయాలన్నారు. ఈనాడు తమ హక్కుల కోసం అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆందోళన చేస్తుంటే కళాశాలలో విద్యార్థులు ఖాళీగా ఉంటున్నారని, వారి భవిష్యత్ గురించి ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి పక్కనే ఉంటున్న మంథని ఎమ్మెల్యే ఒక విద్యావంతుడిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలపై స్పందించాలని అన్నారు. మానిఫెస్టో కమిటి చైర్మన్‌గా మంథని ఎమ్మెల్యేను నమ్మారని, అయితే మానిఫెస్టో ప్రజల ఆకాంక్ష, నమ్మకం నెరవేర్చేలా లేదన్నారు. ప్రజలను విస్మరించి మోసం చేసే మానిఫెస్టోగా గుర్తింపు పొందే అవకాశం ఉందని, అలా జరుగకుండా ప్రభుత్వం, పాలకులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన హితవు పలికారు. జేఎన్‌టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ల దీక్షకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, వారి సమస్యలు తీరే వరకు మద్దతుగా నిలుస్తామని ఆయన స్పష్టం చేశారు.




# దబ్బా ప్రభుత్వ పాఠశాల ముందస్తు బడి బాట



**అక్షర వేదం/కోరుట్ల ఏప్రిల్ 26:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం దబ్బా గ్రామం లో ఉన్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ముందస్తు బడి బాట 2025-26 అడ్మిషన్స్ కొరకు నిర్వహించారు.కార్యక్రమం లో భాగంగా 1 వ తర గతి నుండి 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం లో బోధన ఉంటుంద ని ప్రభుత్వం ఈ సంవత్సరం నుండి న ర్సరీ,ఎల్. కే. జీ. యూ. కే. జీ ప్రవేశ పె డుతున్నదని,అన్ని సౌకర్యాలు ఉన్నాయని,ఉచితంగా బుక్స్,యూనిఫామ్ లు మధ్యాహ్నం భోజనం,రాగి జావా అన్ని లభిస్తాయని దబ్బా గ్రామస్తులు ఈ అవ కాశం వినియోగించు కొని,మన ఊరి బ డిని కాపాడుకోవాలని 2025 -26 సంవ త్సరం ప్రవేశంల కొరకు ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్య క్రమంలో దబ్బా ప్రభు త్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తనుగుల రమేష్ ,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లింగంపల్లి లక్ష్మి, ఉపాధ్యాయు లు శ్రీ మండలోజు అశోక్,అల్లకట్టు స త్యనారాయణ,చిలుముల రాజేష్, అ ల్లాడి హరి ప్రసాద్,ఆడెపు నరేష్ ,బొల్లు శంకర్, అంగన్వాడీ టీచర్ గంగామణి పా ల్గొన్నారు

# జగిత్యాల జిల్లా డిపిఓ మధుసూదన్‌కి వినతిపత్రం అందజేత



**అక్షర వేదం/కోరుట్ల ఏప్రిల్ 26:** ఈనెల 24 నుంచి జూన్12 వరకు ప్రభు త్వం విద్యార్థిని విద్యార్థులకు వేసవి సెల వులు ఇవ్వడం వలన విద్యార్థులందరూ వారి వారి గ్రామాల్లోకి రావడం జరిగింది విద్యార్థుల తల్లిదండ్రులు కుటుంబ పోష ణ కో సం ఉదయమే పనులకు వెళ్ళటం వలన విద్యార్థిని విద్యార్థులు స్నేహితు లతో కలిసి కెనాల్,చెరువులు, కుంటల దగ్గరికి ఈతకు వెళ్లి తెలిసి తెలిక ప్రాణా లకు ఇబ్బంది చేసుకునే అవకాశం ఉంది అందు వలన ఆ కుటుంబంలో తల్లిదం డ్రు లకు పిల్లలు బాధలు ఏర్పరిచే అవ కాశం ఉంది అలాంటి సంఘటనలు జర గక ముందే ప్రభుత్వ అధికారులు దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్రామం లో పంచా యతీ కార్యదర్శులకు విద్యార్థిని విద్యా ర్థులు కెనాల్ చెరువు కుంటల దగ్గరికి వె ళ్లొద్దని ఉదయం సాయంత్రం మైకుల ద్వారా ప్రచారం చేస్తూ వాటి దగ్గర హె చ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేయ గలరని మానవ దృక్పథంతో ఈ కార్య క్రమం స్కూల్ ప్రారంభమయ్యే వరకు చేయగలరని డిపిఓ మధుసూదన్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్ గురు కులాల రాష్ట్ర కమిటీ సభ్యులు, బీ సీ నాయకులు కురుమ దేవయ్య పాల్గొ న్నారు..

# విశ్వశాంతి పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం...



**అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 26:** రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న కొడిమ్యాల రిచిత అనే విద్యార్థిని కి ఇదే పాఠశాల లో 2002- 03 పదవ తరగతి చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు తన విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు ప్రతి సంవత్సరం ఆర్థిక ప్రోత్సాహం అందజేస్తామన్నారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఈ విద్యార్థికి ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందజేస్తు మానవత్వాన్ని చాటుకుంటున్నారు.అలాగే ఆ విద్యార్థి కుటుంబానికి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు. తన తోటి పాఠశాల విద్యార్థులు ఆర్థిక సాయం చేయడంతో రిచిత కుటుంబం వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాయికల్ పట్టణ ఎస్సై సుదీర్ రావు మరియు మున్సిపల్ కమిషనర్ మనోహర్ చేతుల మీదుగా ఈ నగదు ని అందజేశారు.పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ పిల్లలకు ఆశీర్వచనాలు ఇచ్చి వాళ్ళు జీవితం లో రాణించాలని ఆకాంక్షిస్తూ వచ్చిన అతిథులను శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ మరియు ఉపాధ్యాయులు మహేష్, రంజిత్ ,షారు , రజిత ,సంజన , ఇందుజా,మమత ,ప్రత్యూష,అపర్ణ , మనీషా, స్రవంతి ,మమత, రాజ్యలక్ష్మి, సహస్ర తదితరులు పాల్గొన్నారు

# పాఠ్యాంశాల్లో భగవద్గీతను చేర్చాలి

- భగవద్గీత కు, భారత నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు పై టి.వై.ఎం.ఎస్.ఈ.యు హర్షం...
- కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 30 ఎ ను సవరించి పాఠ్యాంశాల్లో భగవద్గీత ను చేర్చాలి...
- టి.వై.ఎం.ఎస్.ఈ.యు.రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్...



**అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 26:** హిందువుల పవిత్ర గ్రంధం భగవద్గీత కు, భారత నాట్య శాస్త్రానికి యునెస్కో గుర్తింపు లభించడంపై హర్షం వ్యక్తం చేస్తూ, పాఠ్యాంశాలలో భగవద్గీత ను చేర్చాలని ప్రధాన మంత్రి కార్యాలయ న్యూఢిల్లీకి, జగిత్యాల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించినట్లు టివైఎంఎస్ఈయు రాష్ట్ర శాఖ పక్షాన రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు. అలాగే ఆర్టికల్ 30 ఎ లో సమానత్వం లోపించినదని అన్య మతస్థులు వారి వారి పాఠశాలల్లో వారి మతానికి సంబంధించినవి బోధించుకోవచ్చని హిందువులు మాత్రం తమ సనాతన ధర్మాన్ని బోధించుకోరాదని ఈ అసంబద్ధమైన ఆర్టికల్ 30 ఎ ను సవరించి పాఠశాలల్లో భగవద్గీతను ప్రవేశ పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు, సునితావిలియమ్స్ తొమ్మిది నెలలు అంతరిక్షంలో తమకు భగవద్గీత నే మనోధైర్యాన్ని నిలిపిందని ఆమే తెలిపారని, ప్రపంచ ప్రఖ్యాతి గాంచి శాస్త్ర వేత్త ఐన్ స్టీన్ ఈ గ్రంధం ఆదర్శం అని అన్నారని, శ్రీకృష్ణుడు అర్జునుడికి బోధించిన ఉన్నత వ్యక్తి జీవిత సారం, ఉన్నతమైన జాతీయ జీవన విధానానికి, విశ్వశాంతికి మూలం ఈ భగవద్గీత అని పేర్కొన్నారు .లోకాసమస్తా సుఖినోభవంతు, సర్వేజనా సుఖినసంతు, మాధవ సేవగా సర్వప్రాణి సేవ, స్వీయ ఆరాధన సర్వ ఆదరణ అనే ఆచరణాత్మకతను తెలియజేసే సనాతన ధర్మానికి మూలమైన పవిత్రమైన గ్రంధం ఈ భగవద్గీత అని వినతి పత్రం లో పేర్కొన్నట్లు తెలిపారు.

# జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన కోమిరెడ్డి కరం



**అక్షర వేదం/కోరుట్ల ఏప్రిల్ 26:** మెట్ పల్లి మన తెలంగాణ విలేకరి మా సుల ప్రవీణ్ నాన్న గురువారం రాత్రి మ రణించగా శనివారం వారి కుటుంబ స భ్యులను బండలింగాపూర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి క రం ,ఆజాద్ విజయ్ లు పరామర్శించి త మ ప్రగాఢ సానుభూతి తెలిపి చిత్రపటా నికి నివాళులు అర్పించారు.మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో కొమిరెడ్డికరంచంద్ కొమి రెడ్డి విజయ ఆజాద్ వారితో పాటు సుర భి అశోక్ బండ లింగాపూర్ మాజీ సర్పంచ్ జంగస్వామి మురళి పాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులకు ఘన సన్మానం



**అక్షర వేదం/కోరుట్ల ఏప్రిల్ 26:** ఇటీవల నూతనంగా ఎన్నికైన టీ డబ్ల్యూ జే (ఐ జే యూ) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్ష కార్యదర్శు లు బూరం సంజీవ్,మహమ్మద్ అజీమ్ లకు 1992-93 పదవ తరగతి బ్యాచ్ ఘ నంగాసన్మా నించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మాతో చదువుకున్న మా చిన్ననాటి స్నేహితుడు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కి ప్రధాన కార్యదర్శి కావడం ఎంతో గర్వించదగిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, సంతోష్, భూమేష్,శ్రీనివాస్, సత్యనారాయణ, బాలరాజు, ఏకాంబర్, మహేష్, వేణు,హరి ప్రసాద్ పాల్గొన్నారు

# శాలువాతో సన్మానించిన ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ శ్యాంసన్



**అక్షర వేదం/8ఇన్ కాలనీ:** మృదు స్వభావి,ఉద్యోగుల పక్షపాతి, నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకతలను సాధించడానికి కృషి చేసి, ఇటీవల పదోన్నతి పై జీఎం(ఐ,పీఎం) గా కార్పొరేట్ కు బదిలీ అయిన సుంకర మధుసూదన్ ని ఆర్జి -2,ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ శ్యాంసన్ కొత్తగూడెంలో కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది.

# పహల్గాం అమరవీరులకి కొవ్వొత్తుల సంతాపం

**అక్షర వేదం/కమలాపూర్ :ఏప్రిల్ 26 :** జమ్మూ కాశ్మీర్ అనంత్ నాగ జిల్లా పహల్గంలో హిందూ పర్యాటకులను పాకిస్తాన్ కి చెందిన తీవ్రవాదులు పాషవికంగా దాడి చేసి హతమార్చడాన్ని నిరసిస్తూ కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో కమలాపూర్ మండల్ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గాలిబు నవీన్ ఆధ్వర్యములో కొవ్వొత్తుల సంతపం తెలియచేయడం జరిగింది. ఇందులో భాగంగా సీనియర్ నాయకులు చరణ్ పటేల్, కొండపాక మనీష్, మోటం కుమారస్వామి ,వాసాల శ్రీనివాస్, పాక రాజు, బాషబోయిన రమేష్, పాకా చంద్రమౌళి, పాక అనిల్, పెద్దగొల్ల అశోక్, గాజుల చిన్న, సన్నపు సదానందం,ఎర్రగొల్ల అనిల్, బండి రవి, అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షుడు ధర్మలా శ్రీకాంత్, మండల యువజన అధ్యక్షుడు శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ తేజ, వైస్ ప్రెసిడెంట్ రోహిత్, కార్యదర్శి శ్రీనివాస్, కార్యదర్శి అరవింద్ పాల్గొన్నారు.



# నర్సంపల్లి మాజీ సర్పంచ్ హనుమాన్ రాథోడ్‌కి "డాక్టరేట్"



అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్ 26: తమిళనాడు రాష్ట్రం హొసూర్ పట్టణం ఫార్చున్ హోటల్లో శనివారం జరిగిన ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ నిర్వహించిన కార్యక్రమంలో నర్సంపల్లి మాజీ సర్పంచ్ నేనావత్ హనుమాన్ నాయక్ మానస క్యాటరర్స్ సంస్థ యజమాని కి ఫుడ్ సర్వీస్ అండ్ మేనేజ్మెంట్ సేవలు అందించినందుకు గాను డాక్టరేట్ పట్టాను అందించి గౌరవించడం జరిగింది.గత కొన్ని సంవత్సరాలుగా పేద ప్రజలకు సామాజిక సేవతో పాటు గత విపత్కర కరోనాకాలంలో వేల మందికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆది నేత ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో ఉచిత మందులు పంపిణీ చేసి ఎంతో మంది ప్రాణాలు కాపాడి, తన యొక్క సంస్థ అయిన మానస క్యాటరర్స్ ద్వారా ఎంతో మందికి భోజన వ్యవస్థను కల్పించి మానవతను చాటుకున్నందుకు డాక్టరేట్ పట్టాతో గౌరవించడం జరిగింది.డాక్టరేట్ పట్టా తనకు రావడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని ఈ డాక్టరేట్ పట్టాను అందించిన ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ టీచర్స్ యూనివర్సిటీ వారికి ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేసిన హనుమాన్ నాయక్.

# మాకు నిలిచేది ఎవరో చెప్పండి

● గోపాల్ పూర్‌లో తాగే నీళ్ళు లేవు ● జనగాం రాజబాబు నేతకాని సంఘము భూపాలపల్లి జిల్లా కోఆర్డినేటర్ మరియు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు



అక్షర వేదం/కాటారం : ఏప్రిల్26: కాటారం మండలం రేగులాగూడెం గ్రామపంచాయతీ పరిధిలోనీ గోపాల్ పూర్ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు సరిగ్గా రావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొద్ది రోజుల నుండి నీళ్లు రావడంలేదని స్థానిక గ్రామపంచాయతి కార్యదర్శికి ఎన్ని సార్లు చెప్పిన ఏం చేయలేని పరిస్థితి అని నీళ్ళు రాక చాలా ఇబ్బంది అవుతుంది అని అన్నారు రోజులో మూడు నుండి నాలుగు బిందెల వరకు మాత్రమే నీళ్లు వస్తున్నాయని ఆ నీళ్లు మాకు సరిపోవడం లేదని అన్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు సమస్యను సరి చేయకపోతే రోడ్లపైఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తామని తెలియజేశారు. నీళ్లు కోసం సహాయం చేయమని ప్రభుత్వన్ని అడిగారు.

# గట్టులో భారతి చట్టంపై అవగాహన సదస్సు



అక్షర వేదం/గద్వాల/గట్టు: ఏప్రిల్ 26: జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలోని ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం–2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని భూభారతి చట్టంపై అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.భూ భారతి చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలను జిల్లా స్థాయిలోనే పరిష్కరించబడేలా సరికొత్త వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.రైతుల దీర్ఘకాల సమస్యలు తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు.ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు.కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు,రిజిస్ట్రేషన్, ముటేషన్,నిషేధిత భూములు,ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు. వారసత్వ భూములు,సాదా బైనామాలు,ఓ.ఆర్.సి.వంటి సేవలు సులభతరం అవుతుందని తెలిపారు.మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని,దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదన్నారు.భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకోవచ్చని,ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు.ధరణి వ్యవస్థలో భూ హక్కులపై తలెత్తే వివాదాలకు అప్పీల్ అవకాశం లేక నేరుగా సివిల్ కోర్ట్‌కు వెళ్లాల్సి వచ్చేదని,ఇప్పుడు భూభారతి చట్టం –2025 ద్వారా రైతులకు తహసీల్దార్ నుండి ఆర్డీఓ,ఆర్డీఓ నుండి కలెక్టర్,కలెక్టర్ నుండి ల్యాండ్ ట్రిబ్యునల్ వరకు అధికారపరమైన అప్పీల్ అవకాశాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్టు తెలిపారు.భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.గట్టు మండలంలో జిల్లాలోనే అత్యధికంగా దరఖాస్తులు వచ్చినప్పటికీ,వాటిలో 90,శాతం సమస్యలను పరిష్కరించామని, మిగిలిన వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు కొనసాగిస్తున్నామని అన్నారు.గ్రామ స్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారిని ప్రభుత్వం త్వరలో నియమించనుందని తెలిపారు. అవగాహన సదస్సుల అనంతరం అధికారులు గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు.భూసమస్యల పరి ష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్‌వోఆర్ చట్టం గురించి ప్రతి రైతు తెలుసుకోని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలువురి అనుమానాలు,సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,గట్టు తహసీల్దార్ సలీముద్దీన్,ఎంపీడీఓ చెన్నయ్య, వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# గద్వాలలో ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం



అక్షర వేదం/జోగులాంబ గద్వాల్: జోగులాంబ గద్వాల జిల్లా ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గద్వాల పట్టణంలో శుక్రవారం జిల్లా వైద్యారోగశాఖ అధికారులు ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డి ఎంహెచ్ ఓ డాక్టర్ ఎస్ కే సిద్దప్ప జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.25 ఏప్రిల్ ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ కే సిద్ధప్ ప్రోగ్రాం కి సంబంధించిన నినాదాలతో.పాత డిఎంహెచ్ఓ ఆఫీస్ నుండి మొదలై పాత బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించారు.డిఎంహెచ్వో మాట్లాడుతూ.. దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు దోమల ద్వారా మలేరియా పైలేరి రియాసిస్, చికెన్ గునియా, డెంగీ, మెదడు వాపు,వ్యాధులు వస్తాయని మన ఇల్లు మరియు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈకార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు.. అర్బన్ హెల్త్ సెంటర్ వారు, ఆశా కార్యకర్తలు,సూపర్వైజర్లు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ పథకం రెండవ దశలో మల్లమ్మ కుంట రిజర్వాయర్ రద్దు సిఫారసును వ్యతిరేకిస్తూ ...

● జిల్లా కలెక్టర్ కార్యాలయంలో,ఏ.ఓ నరేందర్‌కి వినతి ఇచ్చిన బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ఎస్. రామచంద్ర రెడ్డి



అక్షర వేదం/అలంపూర్/రాజోలి: మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ.మల్లమ్మ కుంట రిజర్వాయర్ ప్రాజెక్ట్ తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ పథకం రెండవ దశ కింద అన్ని పరిపాలనా ప్రక్రియలతో పాటు జాగ్రత్తగా పరిశీలన తర్వాత ఆమోదించబడింది. రూ.783 కోట్ల అంచనా వ్యయంతో పరిపాలనా ఆమోదం పొందిన ఈ ప్రాజెక్ట్ జి.ఓ. నెం.3084/ప్రాజెక్ట్–II/A2/2023, తేది:26.04.2023,సుమారు 50,000 ఎకరాల వ్యవసాయ భూమికి నీటిని అందించగలదు,వేలాది మంది రైతులకు లాభదాయకంగా ఉండి,ఈ ప్రాంతంలో వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను గణనీయంగా అభివృద్ధి చేస్తుంది.ఇలాంటి నేపథ్యంలో,ఒక్క పార్లమెంట్ సభ్యుడు డా.మల్లు రవి ప్రాతినిధ్యంపై మీరు ఈ ప్రాజెక్ట్‌ను రద్దు చేయాలనే సిఫారసును జారీ చేయడం.మీ లేఖ నెం.జీ/652/2023,తేది: 10.04.2025,ఆశ్చర్యకరంగా,నిరాశ కలిగించే విషయంగా ఉందని అన్నారు.అన్ని స్థాయిల్లో పరిగణనకు వచ్చిన ప్రాజెక్టును ప్రజా చర్చ లేకుండా,సంబంధిత అధికారుల ఆమోదం లేకుండానే రద్దు చేయడం. సుమారు 250,కుటుంబాలు ప్రభా వితమవుతాయనేది వాస్తవమే అయినప్పటికీ,వేలాది మంది రైతులకు లాభం చేకూరే ప్రాజెక్టును కొద్దిమంది కోసం నిలిపివేయడం సామాజిక న్యాయం సూత్రాలకు వ్యతిరేకంగా ఉంటుంది.ప్రాజెక్ట్ రద్దుతో వేలాది మంది వర్షాధారంగా వ్యవసాయం చేస్తున్న రైతులకు నీటి లభ్యత నష్టమవుతుంది, తద్వారా వ్యవసాయ సంక్షోభం కొనసాగుతుంది.ప్రజా మౌలిక సదుపాయాలు శాస్త్రీయ,సాంకేతిక,ఆర్థిక పరంగా పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి చేయాలి.రాజకీయ ఒత్తిడులపై ఆధారపడి తగిన ప్రాజెక్టులు నిలిపివేయడం తగదని అన్నారు. నిర్దిష్టంగా బాధితుల పునరావాసానికి చర్యలు తీసుకోవాలి, కాని ప్రాజెక్టును పూర్తిగా రద్దు చేయడం సమంజసం కాదు.మా వినతులు,మల్లమ్మ కుంట రిజర్వాయర్ రద్దు సిఫారసును తక్షణమే వెనక్కి తీసుకోవాలి.ప్రాజెక్టును ప్రారంభించడాన్ని మరియు విజయవంతంగా పూర్తిచేయడాన్ని అడ్డుకునే ఎలాంటి చర్యలు తీసుకోకూడదు.నిజంగా ప్రభావితమైన కుటుంబాలకు పునరావాసం మరియు నష్టపరిహారం కల్పించే చర్యలు తీసుకోవాలి.జిల్లా భవిష్యత్ అభివృద్ధి మరియు వేలాది మంది రైతుల మేలుకోసం ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బిజెపి నాయకులు బలిగేరా శివారెడ్డి,దేవదాస్,మండల అధ్యక్షుడు గోపాల్ క్రిష్ణ,సంజీవ రెడ్డి,రాజశేఖర్ శర్మ,శశి,మురళి,జగదీష్, నరసింహ,రామంజి తదితరులు ఉన్నారు.

# గట్టు అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



అక్షర వేదం/గద్వాల/గట్టు ఏప్రిల్ 26: జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ బీ.ఎం.సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ సెంటర్‌లో ఉన్న పిల్లలు,తల్లులు,బాలింతలకు అందుతున్న అంగన్వాడీ సేవల గురించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.అక్కడ ఉన్న పిల్లల బరువు,ఎత్తులను పరిశీలించి,మొబైల్ యాప్‌ను చెక్ చేశారు.పిల్లల పెరుగుదల పర్యవేక్షణను క్రమంగా చేపట్టి ఖచ్చితమైన ఎత్తులు,బరువులు యాప్ లో నమోదు చేయాలని అంగన్‌వాడీ టీచర్‌ను ఆదేశించారు పిల్లలను ఆంగ్లం అక్షరమాల తెలుగు వర్ణమాలపై ప్రశ్నించారు. పిల్లలు బాగా చెప్పారు,వారి పునాది మరింత బలపడేందుకు ఇంకా మెరుగుపరచాలని అన్నారు. పోషన్ ట్రాకర్,ఎన్.హెచ్.టీ.ఎస్ యాప్‌లలో ఎప్పుడూ డేటాను అప్‌డేట్ చేసి,సరిగ్గా ఉండేలా చూసుకోవాలని అన్నారు. గర్భిణుల ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా,నాణ్యమైన పౌష్టికాహారం,మెరుగైన మౌలిక వసతులు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చెన్నయ్య,అంగన్ వాడి టీచర్ వెంకట్రావమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్టం వల్ల పేద ముస్లింలకు లాభం కలుగుతుంది

● వక్ఫ్ సవరణ చట్టంతో లబ్ధిదారులకు న్యాయం చేకూరుతుంది



అక్షర వేదం/జోగులాంబ గద్వాల: గద్వాల పట్టణంలోని డికె.బంగ్లా లో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు,డికె. అరుణమ్మ హాజరై మాట్లాడుతూ. ఇప్పుడు నరేంద్ర మోడీ ప్రభుత్వంలో పార్లమెంట్ లో వక్ఫ్ బిల్లు ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయిందని అన్నారు.ఈ బిల్లుతో ఇప్పుడు సామజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి ప్రవేశస్తున్నామని,ప్రతీ పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ముస్లిం నిరుపేదలకు న్యాయం చేసేందుకు ఏర్పడిన ధార్మిక సంస్థనే వక్ఫ్ చట్టం వక్ఫ్ చట్టం ఏర్పాటు లక్ష్యం వందల ఏళ్ళు గడిచినా నెరవేరలేదు,ఈ వక్ఫ్ బిల్లు క్రమబద్ధీకరించడంతో భవిష్యత్ లో ముస్లిం సమాజానికి యోగకరమైన ఆర్థిక సమాజానికి ప్రగతికి ఉపయోపడుతాయని దీని వలన ముస్లిం సమాజానికి ఆర్థికంగా లబ్ధిచేకూరుతుంది.కానీ ఈ ఆస్తుల వల్ల ఏఒక్క పేద ముస్లింలకు న్యాయం జరగలేదు.కొందరు ముస్లిం పెద్దల కబంద హస్తాల్లో బంధీ అయిపోయింది.నిరుపేద ముస్లింలకు న్యాయం చేస్తాం అంటుంటే కాంగ్రెస్ తో కలిపి ధర్నాలు చేస్తున్నారు.వక్ఫ్ పేరుతో అవినీతి జరుగుతోంది, అమాయకులు నష్ట పోతున్నారన్న విషయాలన్నీ కేంద్రం దృష్టికి రావడం వల్లే సవరణలు.2018 రిపోర్ట్ ప్రకారం ఈ దేశంలో 80 లక్షల ఎకరాలు భూములు వక్ఫ్ ఆస్తులున్నట్లు తేలింది.కశ్మీర్ పెహల్గామ్ ఘటనను భారతీయులుగా మనందరం ముక్త కంఠంతో ఖండించాలి.ఐఖ్యంగా ఉండాలి,ఉగ్రవాదాన్ని రూపు మాపాలి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాషా,జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధా రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సబ్యులు బండల వెంకట రాములు,అక్కల రమాదేవి , బలిగేరా శివారెడ్డి, విద్యా సాగర్ రెడ్డి,జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిమ్ ఇసాక్, నాగేశ్వర్ రెడ్డి, మైనార్టీ మోర్చా నాయకులు మోహిద్ ఖాన్, తదితరులు ఉన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

అక్షర వేదం/జోగులాంబ గద్వాల:– శనివారం తమ నివాసంలో గద్వాల మండలానికి చెందిన ఇద్దరు లబ్దిదారులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేసిన ఎంపీ డీకే. అరుణ బాలీశ్వర్ రెడ్డి కి రూ. 60,000, కొంకటి రాజేశ్వరికి రూ. 26,500 చెక్కును అందజేసిన అరుణమ్మ– హర్షం వ్యక్తం చేసిన లబ్దిదారుల కుటుంబ సభ్యులుఎంపీ డీకే అరుణ ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పిన లబ్దిదారులు. జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ బండల వెంకట రాములు ఉన్నారు.

# కన్నీటి నివాళి.....!

- పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ...





అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 26: పహల్గామ్ ఉగ్రవాదులు టూరిస్టులపై దాడి చేసిన సంఘటనను నిరసిస్తూ రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో శనివారం సాయంత్రం గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని అశ్రు నివాళులు అర్పించారు.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, సీనియర్ నాయకులు, యువకులు, గ్రామ సేవా సమితి అధ్యక్ష కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బోర్లగూడెంను మండలంగా గుర్తించి ప్రకటించాలి



అక్షర వేదం/మహా ముత్తారం : ఏప్రిల్ 26: బోర్లగూడెం గ్రామపంచాయతీని మండలంగా ప్రకటించాలని బోర్లగూడెం మండల సాధన సమితి నాయకులు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రం అందజేశారు. మండలంలో అతిపెద్ద గ్రామ పంచాయతీ కావడంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ప్రభుత్వం తక్షణమే బోర్లగూడెంను మండలం గ, ప్రకటించాలని బోర్లగూడెం పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు అజ్మీర పుల్ సింగ్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి తూడి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు వావిళ్ళ పాపన్న, ఠాగూర్ రవీందర్, విన్నపురెడ్డి సాంబిరెడ్డి, అజ్మీర గణేష్, భూక్య బాలు, సూరెడ్డి నరసయ్య పాల్గొన్నారు.

# గద్వాల్ జిల్లా జడ్జి భరోసా కేంద్రాన్ని సందర్శించారు

అక్షర వేదం/జోగులాంబ గద్వాల్: ఎస్.రవి కుమార్ మొదటి అదనపు జిల్లా జడ్జి గద్వాల్ జిల్లా కేంద్రంలోని బరోసా కేంద్రము సందర్శించారు.అందులో భాగంగా పోక్సో కేసు బాధిత మహిళలకు బరోసా కేంద్రము అందిస్తున్న సైకలాజికల్, వైద్య, న్యాయ సేవలను, కేంద్రము పనితీరు ను సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భరోసా సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## రజతోత్సవ సభకు బస్సులు సిద్ధం

**- సభకు వచ్చే బస్సులకు పోస్టర్లను అతికించి ప్రారంభించిన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు**




**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్:** రేపు వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు వచ్చే బస్సులకు బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పోస్టర్ లను నియోజకవర్గ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు బస్సులకు అతికించి,ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు మీ మీ గ్రామాలలో పార్టీ జెండా ఆవిష్కరించి, బయలుదేరాలని సూచించారు. అలాగే, ఉదయం 07:00 గంటలకు ధరూర్ రోడ్డు నోబెల్ స్కూల్ దగ్గర టిఫిన్ చేసి,వరంగల్ కు బయలుదేరాలని సూచించారు.

## భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు

**- గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు నివాళులు అర్పించారు**



**అక్షర వేదం/గద్వాల మల్దకల్:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామానికి చెందిన గౌడ్ల కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందాడు... వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి, ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు..వీరి వెంట,డి.శేఖర్ నాయుడు,తిరుమలేష్, గంజిపేట రాజు, శ్రీరాములు,నాగరాజు, మునెప్ప,రమేష్, గంగాధర్,నరసింహులు,మరియు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలోనే తొలి ప్రాజెక్టుగా జూరాల ప్రాజెక్టు...

**- జిల్లాల విభజన జరిగిన తర్వాత ఈ ప్రాజెక్టు జోగులాంబ గద్వాల జిల్లాలో ఉంది**



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** ప్రియదర్శిని జూరాల.. బహుళార్థక సాధక ప్రాజెక్టు ఉమ్మడి పాలమూరులో కృష్ణ బేసిన్ పరిధిలో రాష్ట్రంలోని తొలి ప్రాజెక్టుగా జూరాల ప్రాజెక్టు నిర్మించారు. 1981లో రూ. 550 కోట్లతో నిర్మించారు. జలాశయం నీటి నిలువ సామర్థ్యం 9.651 టిఎంసిలు దీని కింద 1.20 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది కుడికాలువ పరిధి లోని గద్వాల అలంపూర్ నియోజకవర్గాలలో 37 ఎకరాలకు సాగునీరు అందిస్తోంది. ఆత్మకూరు వనపర్తి కొల్లాపూర్‌లో 635 ఎకరాలకు ఆయకట్టుకు సాగునీరు అందిస్తోంది.

## తహసిల్దార్‌ను కలిసిన యాదవ సంఘం నాయకులు

**అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 26:** మంథని మండలానికి ఇటీవల బదిలీపై తహసీల్దార్ గా విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన గిరివేన కుమారస్వామిని,యాదవ సంఘం నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం తహసీల్దార్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో యాదవ సంఘం నాయకులు పెరవేన లింగయ్య యాదవ్,దొరగొర్ల శ్రీనివాస్ యాదవ్, బోగొండ రవి యాదవ్,కనవేన రమేష్ యాదవ్, అప్పల కుమార్ యాదవ్, కనవే న ఓదెలు యాదవ్,మొగిలి శ్రీనివాస్ యాదవ్ తో పాటు మంథని శ్రీనివాస్, కన్నూరి బాపు తదితరులు పాల్గొన్నారు..



# జనగణనలో కుల గణన చేయాలి...

**● కేంద్రం తెలంగాణలో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ల చట్టం చేయాలి...**

**● బి.సి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకటరాములు...**




**అక్షరవేదం/పెద్దపెల్లి ఏప్రిల్ 26:** కేంద్ర ప్రభుత్వం తక్షణమే జనగణనలో కుల గణన చేయాలని, బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మాన బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు బెట్టి, 9వ. షెడ్యూల్ లో పొందుపరచి చట్టం చేయాలని, బి.సి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకటరాములు డిమాండ్ చేశారు.బి.సి రిజర్వేషన్ల అమలుపై హనుమకొండ జిల్లా కేంద్రం బాలసముద్రం సిపిఐ కార్యాలయంలో బి.సి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో... హనుమకొండ జిల్లా అధ్యక్షులు బత్తిని సదానందం అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన బి.సి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుల గణన ఆధారంగా బడ్జెట్లో నిధులు కేటాయించాలని, కేంద్ర ప్రభుత్వం బి.సి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి బి.సి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని, చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు బి.సి లకు కల్పించాలని ఆయన డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ, బి.సి లకు విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థలలో కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్నట్టు తక్షణమే 42 శాతం రిజర్వేషన్లను సాధించడం కోసం కేంద్రం ప్రభుత్వంపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన బి.సి సమాజం నేడు వారి హక్కులు సాధించుకోవడం కోసం జరిగే ఉద్యమంలో నిర్లక్ష్యం వహించడం సరికాదని, సబ్బండ కులాలు ఏకమై బిజెపి రాజకీయ నాయకులను నిలదీయాలని, పార్టీలకతీతంగా బి.సి సమాజం ఏకం కావాలని పిలుపునిచ్చారు. బి.సి హక్కుల సాధనకు ఎస్సీ ఎస్టీ లు మద్దతివ్వాలని, ఆనాడు మండల్ కమీషన్ అమలుకు కాన్షీరామ్ మద్దతుగా నిలిచారని, అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ ల అభివృద్ధికి చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించినా, వారు ఆ సభల్లో మైనార్టీలుగా ఉండడం వల్ల బహుజన సమాజ అభివృద్ధికి మేలు చేయలేని నిస్సహాయ స్థితిలో 75 ఏండ్లు గడిచిపోయాయని, చట్టసభల్లో బి.సి ల వాటా భర్తీ ద్వారానే బహుజన సమాజ అభివృద్ధి జరుగుతుందని అందుకోసం ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనార్టీలు ఐక్య పోరాటాలు చేసి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. బి.సి హక్కుల కోసం బి.సి సమాజం భావజాల వ్యాప్తి బాగానే జరిగిందని భౌతిక ఏకీకరణకు విస్తృత ప్రయత్నం చేస్తే రాజ్యాధికారం సులువుగా వస్తుందని అన్నాడు. సకల సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారమేనని రాజ్యాధికార పోరులో ఆల్ ఇండియా కూటమి లాంటివి మరింత బలపడాలని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ, జనాభాలో 90 శాతంగా ఉన్న బీసీ సమాజం 10 శాతం గా ఉన్న ఆధిపత్య కులాలచే పాలించబడడం విచారకరమన్నారు. దేశంలో వేయబడిన అన్ని బీసీ కమిషన్లు బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, సూచించినప్పటికీ పాలకులు పాటించడం లేదని ధ్వజమెత్తారు. భారత్ బచావో నాయకులు దొమ్మాటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బీసీలు అంటే బెస్ట్ క్లాస్ నైపుణ్యత కలిగిన వారని, పాలకులు కావాలనే ఆర్థికంగా, సాంఘికంగా వెనకకు నెట్టివేసి వెనుకబడిన తరగతులని ఎద్దేవ చేస్తున్నారని మండిపడ్డారు. సైంటిఫిక్ స్టడీ ఫెడరేషన్ చైర్మన్ చార్వాక మాట్లాడుతూ, కులము లేని మతము లేని సమాజం కొరకు, విజ్ఞానవంతమైన సమాజాన్ని నిర్మించుకోవడం ద్వారా బీసీ సమాజం చైతన్యవంతమైతే విప్లవం అనివార్యమని పేర్కొన్నారు. బీసీ హక్కుల సాధన సమితి హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కులగణన చేసి బీసీ బిల్లు పెట్టాలని, పార్లమెంటులో బిల్లు పెట్టి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి కోర్టు అడ్డంకులను నిరోధించాలని తెలిపారు.జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయింపులు పార్లమెంటు, అసెంబ్లీ, రాజ్యసభ, విధాన సభలలో జనాభా ఆధారంగా కేటాయింపులు ఉండాలని డిమాండ్ చేశారు. తమిళనాడు తరహా బీసీ రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.దేశవ్యాప్తంగా నేటికీ బీసీ కులాలు వెనుకబడి ఉండడానికి పాలకవర్గాలు అవలంబించే బీసీ ప్రజా వ్యతిరేక విధానాలే కారణమన్నారు. మహిళా లకు 33 శాతం రిజర్వేషన్లు ఆమోదించి అటుకెక్కించారని ఆవేదన వెలిబుచ్చారు.ఈ సమావేశంలో బైరి తిరుపతి, మడ్డి రాజారాం, బి రమేష్, టి ప్రశాంత్, పి రామ్ గోపాల్ చారి, జి రాజేందర్, పాలబిందల సాత్విక్, పులి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటీయు పోరాట ఫలితమే కార్మిక సమస్యల పరిష్కారం: రాజారెడ్డి

**● చైర్మన్ బలరాంకు సిఐటియు కృతజ్ఞతలు**




**అక్షరవేదం/గోదావరిఖని: ఎప్రిల్26:** గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి హజరై మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలతో పాటు కార్మికుల సొంత ఇంటి కోసం సిఐటియు నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. సింగరేణిలో సొంత ఇంటి పథకం సాధనకు ఆమరణ నిరాహార దీక్ష చేశామని, సొంతిల్లు సాధించేవరకు పోరాటం ఆపేది లేదన్నారు. సిఐటియు పోరాటంతో గోదావరి జలాలు కలుషితంతో కార్మికుల కాలనీలకు మురుగు నీరు వస్తుందని గత మూడు సంవత్సరాల నుంచి పోరాటం నిర్వహిస్తే స్పందించిన యజమాన్యం ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసి నీటి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. గ్రావిటీ ఫిల్టర్ బెడ్డు, మురుగునీటి శు ద్ధి కేంద్రం నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. త్వరలోనే మంచినీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. సింగరేణి హాస్పిటల్స్ ఆధునికరించాలి, స్పెషలిస్ట్ డాక్టర్లను టెక్నీషియన్స్ నియమించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు పోరాటం నిర్వహించిందని, స్పందించిన యజమాన్యం మన గోదావరిఖని సింగరేణి హాస్పిటల్ లో వ్యాధి నిర్ధారణ చేసే కొత్త పరికరాలను ఏర్పాటు చేస్తున్నారని, గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ కోసం వార్డుల నిర్మాణం జరుగుతుందని, సింగరేణి వ్యాప్తంగా హాస్పిటల్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గా తీర్చిదిద్దాలని వ్యాధి నిర్ధారణ పరికరాలను ఏర్పాటు చేసి స్పెషలిస్ట్ డాక్టర్లను టెక్నీషియన్లను నియమించాలని కోరుతున్నామన్నారు. హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించేందుకు నిర్ణయం నిర్ణయం తీసుకుంటున్నారన్నారు. కారుణ్య నియామకాల ద్వారా యంగ్ వర్కర్స్ సంస్థలో రిక్రూట్మెంట్ అవుతున్నారని వారి పిల్లల చదువుల కోసం సీబీఎస్ఈ స్కూల్స్ ఏర్పాటు చేయాలని సిఐటియు డిమాండ్ మేరకు యాజమాన్యం గోదావరిఖని, 8వ కాలనీలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారని, సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాలలో సీబీఎస్ఈ స్కూల్ ఏర్పాటు చేయాలని రాజారెడ్డి డిమాండ్ చేశారు. కార్మికుల కాలనీలో రోడ్లు డ్రైనేజీ లైటింగ్ పార్క్ క్వార్టర్ల రిపేరు తదితర సమస్యల మీద సిఐటియు బస్తీబాట నిర్వహించి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నారు. ఐ బి కాలనీలో రోడ్ల నిర్మాణం, మంచినీటి సమస్య పరిష్కారమైందని డ్రైనేజీ పనులు జరుగుతున్నాయన్నారు. గంగానగర్ మిలీనియం క్వాటర్స్ సమస్యల పరిష్కారం కోసం యజమాన్యం దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే జిఎం స్పందించి రోడ్డు లైటింగ్, కరెంటు, మంచినీటి పైప్ లైన్ లీకేజీ పార్కులు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పవర్ హౌస్ కాలనీ, గాంధీనగర్, తిలక్ నగర్, రమేష్ నగర్ కార్మికులు క్వాటర్లు రిపేరు డ్రైనేజీ రోడ్లు తదితర సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని వాటి పరిష్కారం కోసం సిఐటియు చేసి కృషి చేస్తుందని తెలిపారు. కార్మికులు డ్యూటీలకు వెళ్లే రోడ్లు బాగా లేవని వేసిన రోడ్లు పూర్తి కాలేదని లైటింగ్ మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మేదరి సారయ్య, ఆర్జీవన్ అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, తోట నరహరిరావు, సానం రవి, దాసరి సురేష్, ఐ రమేష్, యం ప్రభాకర్, రాజేందర్, కే రమేష్, దశరథ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో భూసమస్యలు పరిష్కారం: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**అక్షర వేదం/మహా ముత్తారం : ఏప్రిల్ 26:** మండలం బోర్లగూడెంలో ప్రభుత్వం చేపట్టిన భూభారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం 2005 పై అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమానికి భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ప్రభుత్వం ధరణి స్థానంలో నూతనంగా భూ భారతి పోర్టల్ ను తీసుకురావడం జరిగిందని భూ యజమానులు, రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఈ పోర్టల్ ఉపయోగపడుతుందన్నారు. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి అన్నారు. రికార్డులో తప్పుల సవరణకు అవకాశం ఉందన్నారు. హక్కుల రికార్డులో భూ యజమానుల పేరు తప్పు పడిన సర్వే నెంబర్లు తప్పిన భూమి తక్కువ ఎక్కువ మార్పుల సవరణకు అవకాశం ఉందన్నారు. భూ భారతితో పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందన్నారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ ఉంటుందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రెండంచెల అప్పీల్ వ్యవస్థ, భూధార్ కార్డు జారీ చేయనుందని అధికారులు తెలియజేశారు. రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్ ఓ ఆర్) భూమి హక్కుల రికార్డు అనగా భూమిపై ఎవరికి ఎలాంటి హక్కులు ఉన్నాయో తెలిపే గ్రామాల వారిగా ఆ గ్రామంలో ఉన్న భూమి యజమానులు వారు కలిగి ఉన్న భూమి వివరాలను తెలిపే రికార్డు ఇది, అందుకే దీన్ని భూ యజమానుల రికార్డ్ అంటారన్నారు. భూభారతి అవగాహన సదస్సుకు హాజరైన రైతులకు భూ యజమానులకు అధికారులు భూభారతి చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, మండల ఇన్చార్జి అధికారి వెంకటేశ్వర్లు, తాసిల్దార్ దండు శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాసరావు, వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు, రాజకీయ ప్రజా ప్రతినిధులు, రైతులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి: బీఆర్ఎస్ నాయకుడు రత్నం లక్ష్మణస్వామి



**అక్షర వేదం/మహా ముత్తారం : ఏప్రిల్ 26:** హనుమకొండలో ఏప్రిల్ 27వ తేదీన జరిగే బీఆర్ఎస్ రజకోత్సవ సభను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాలతో మండల బీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో విజయవంతం చేయాలని మహాముత్తారం మండలం యామనపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రత్నం లక్ష్మణస్వామి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం టిఆర్ఎస్ పుట్టిందని, తెలంగాణ సాధించేవరకు పోరాటం చేసిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. స్వరాష్ట్రాన్ని సాధించిన ఘనత బీఆర్ఎస్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు దక్కుతుందని లక్ష్మణ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా హనుమకొండలో జరిగే కేసిఆర్ భారీ బహిరంగ సభకు ప్రతి ఒక్కరూ తరలిరావాలన్నారు. మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, యువకులు, ప్రతి కార్యకర్త కదిలివచ్చి సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకుడు రత్నం లక్ష్మణస్వామి పిలుపునిచ్చారు.

# త్వరలోనే రాజాసాబ్ టీజర్ విడుదల

● సన్నాహాల్లో మూవీ బృందం




ప్రభాస్ నటిస్తున్న తాజా సినిమా రాజాసాబ్. షూటింగ్ స్టార్ట్ చేసి చాలాకాలం అవుతున్నా ఈ సినిమా ఇంకా అలానే సాగుతూ.. ఉంది. అదిరిపోయే పాటలు, ఫైట్స్, కామెడీ, డ్యాన్స్‌తో పాటు ముగ్గురు హీరోయిన్లతో రొమాన్స్ చేస్తున్నాడు డార్లింగ్. పైగా ఫస్ట్ హా(ర్రర్ రొమాంటిక్ కామెడీ మూవీ రాజాసాబ్. ఇన్ని విశేషాలు ఉన్న ఈ సినిమా ఎందుకనో స్టార్ట్ అయిన దగ్గరునుండి రిలీజ్ వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికే రివీల్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. వాస్తవానికి ఈ సినిమాను ఏప్రిల్ 10న రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటికి ఈ సినిమా షూటింగ్ పెండింగ్ దశలోనే ఉంది. కానీ దర్శకుడు మారుతి మాత్రం సమ్మర్‌లో అదిరిపోయే ట్రీట్ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు. రీసెంట్‌గా మే నెల మిడ్‌లో అప్డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు మారుతి. హై అలర్ట్ మే నెలలో హీట్ వేవ్స్ మరింత పెరగనున్నాయి అని ఒక టీ-÷-వట్ చేశారు. దీంతో ఎలాంటి అప్డేట్ ఇవ్వబోతున్నాడా? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు రెబల్ ఫ్యాన్స్. అయితే రాజాసాబ్ టీ-జర్ రిలీజ్‌కు మారుతీ ఎ÷-లాన్ చేస్తున్నట్టు-గా సమాచారం. ప్రస్తుతం సాలిడ్ టీజర్ కట్ చేసే పనిలో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ టీజర్‌కు సంబంధించిన గ్రాఫిక్స్ పనులు కూడా పూర్తయ్యాయని తెలుస్తోంది. ప్రస్తుతం విదేశాలలో ఉన్న ప్రభాస్ తిరిగి రాగానే తనతో డబ్బింగ్ పూర్తి చేసి టీజర్ విడుదల తేదీని రివీల్ చేస్తారని సమాచారం. అందాల భామలు నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది.

# అలా చీప్ కామెంట్స్ ఎలా చేస్తారు

## సోషల్ మీడియా తీరుపై శేఖర్ మాస్టర్ ఆగ్రహం

ఓ మహిళా డ్యాన్సర్ విషయంలో సోషల్‌మీడియాలో వచ్చే కామెంట్స్ తనని ఎంతో బాధించాయని ప్రముఖ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ తెలిపారు. నిజానిజాలు తెలుసుకోకుండా ఇలాంటి కామెంట్స్ ఎలా చేస్తుంటారని ప్రశ్నించారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన పలు కాంట్రవర్సీల గురించి మాట్లాడారు. ఇలాంటివన్నీ చీప్‌గా అనిపిస్తున్నాయన్నారు. పలు టీవీ కార్యక్రమాలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించడం సరదాగా అనిపిస్తుందని.. ఎలాంటి టెన్షన్స్ ఉండవని ఆయన వెల్లడించారు. కొరియోగ్రాఫర్‌గా వర్క్ విషయంలో కాస్త ఒత్తిడి ఉంటుంది. కానీ, టీవీ కార్యక్రమాలకు వచ్చేసరికి అలా ఏమీ ఉండదు. జడ్జ్‌గా వ్యవహరించడం రిలాక్స్‌గా అనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇటీవల ఓ డ్యాన్స్ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా డ్యాన్సర్ విషయంలో చాలా విమర్శలు ఎదురయ్యాయి. నిజం చెప్పాలంటే, ఆ సీజన్‌లో పాల్గొన్న మిగిలినవారితో పోలిస్తే ఆమె బాగా డ్యాన్స్ చేస్తుందనిపించింది. అందుకే ఆమెను మెచ్చుకున్నా. దానిని కొంతమంది తప్పుగా అర్థం చేసుకున్నారు. టాలెంట్ ఉన్న వాళ్లను



ప్రోత్సహించకూడదా? నా వల్లే ఆమె విజేత అయిందన్నారు. మా గురించి ఇష్టం వచ్చిన కామెంట్స్ చేశారు. సోషల్‌మీడియాలో నా పోస్టులకు ఆమె గురించి కామెంట్స్ పెట్టేవారు. ఆ సమయంలో నేను ఎంతో బాధపడ్డా. ఆ షో తర్వాత ఆమె ఎవరో కూడా నాకు తెలియదని ఆయన వెల్లడించారు. ఇండస్ట్రీలో ఒక ప్రముఖ కొరియోగ్రాఫర్‌తో తనకు పడదని వచ్చిన వార్తలపై మాట్లాడుతూ.. అందులో నిజం లేదన్నారు. అందరితోనూ తనకు సత్సంబంధాలు ఉన్నాయని చెప్పారు. మేమంతా మంచిగానే ఉంటాం. కలిసినప్పుడు మాట్లాడుకుంటాం. మేము సరదాగా మాట్లాడు కుంటున్న ఫొటోలు కూడా చాలా సందర్భాల్లో బయటకు వచ్చాయి. కాకపోతే, బయటవాళ్లు మాత్రం మా మధ్య ఏవో గొడవలు ఉన్న ట్లు- మాట్లాడు కుంటున్నారంతే‘ అని శేఖర్ మాస్టర్ స్పష్టతనిచ్చారు.




# బన్నీకి రౌడీబ్రాండ్ గిఫ్ట్‌లు

- థాంక్యూ మైడియర్ అంటూ అల్లు అర్జున్ రిప్లై

అల్లు అర్జున్, విజయ్ దేవరకొండల మధ్య మంచి బాండింగ్ ఉన్న సంగతి తెలిసిందే! ఫ్యాన్స్‌లో ఇద్దరికీ మంచి క్రేజ్ కూడా ఉంది. సమయం కుదిరిన ప్రతిసారీ ఒకరిపై ఒకరు అభిమానాన్ని చాటుకుంటూ ఉంటారు. తాజాగా అల్లు అర్జున్‌కు విజయ్ దేవరకొండ ఓ గిఫ్ట్ అందించారు. జయ్ దేవరకొండ రౌడీ బ్రాండ్ స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా బన్నీకి రౌడీ బ్రాండ్ డ్రెస్‌లను, పిల్లల కోసం కొన్ని బర్గర్‌లను పంపారు. దీనికి సంబంధించిన ఫొటోను పంచుకున్న బన్నీ ‘మై స్వీట్ బ్రదర్.. ఎప్పుడూ నువ్వు సర్‌ప్రైజ్ చేస్తుంటావు. సో స్వీట్‘ అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు. ఇంతకుముందు కూడా అల్‌ల్లు అర్జున్‌కు విజయ్ గిఫ్ట్‌లు పంపిన విషయం తెలిసిందే. ’పుష్ప 2’ రిలీజ్ సందర్భంగా ’పుష్ప’ పేరుతో ఉన్న టీ-షర్ట్‌లను పంపారు. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. ’నా స్వీట్ బ్రదర్.. నీ ప్రేమకు కృతజ్ఞతలు‘ అని బన్నీ పేర్కొన్నారు. ‘లవ్ యూ అన్నా.. మన సంప్రదాయాలు కొనసాగుతాయని విజయ్ సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం బన్నీ అట్లీ దర్శకత్వంలో ఓ భారీ సినిమా చేస్తున్నారు. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీని తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా ఉంది. విజయ్ దేవరకొండ ’కింగ్‌డమ్’లో నటిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు.



# శర్వానంద్‌తో మరోమారు అనుపమ జోడీ

● సంపత్ నంది సినిమా కోసం కథ సిద్ధం

టాలీవుడ్ నటుడు శర్వానంద్ తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా చిత్రం చేయబోతున్న విషయం తెలిసిందే. సంపత్ నంది ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. 1960ల చివర్లో ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. మరపురాని అనుభూతిని కలిగించే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రాబోతుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఇప్పటికే మూవీ కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు శర్వానంద్. మే మొదటివారం నుంచి షూటింగ్ శరవేగంగా ప్రారంభం కాబోతుండగా.. ఈ సినిమా కోసం హైదరాబాద్ సమీపంలో 15 ఎకరాల్లో ఓ భారీ సెట్‌ను సిద్ధం చేశారు. ఇదిలావుంటే ఈ మూవీలో కథానాయికకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీలో హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. గతంలో శర్వానంద్, అనుపమ కలిసి శతమానం భవతి అనే సినిమాలో నటించారు. దిల్ రాజ్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ జోడి మళ్లీ జత కడుతుండడంతో భారీ అంచనాలున్నాయి. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్ రాజన్.ఎస్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.



# అమ్మానాన్నల విడాకులు తీవ్రంగా కలచివేసింది

● నటి శృతిహాసన్ మనోగతం



తల్లిదండ్రులు విడిపోతే పిల్లల జీవితాలు దుర్భరంగా మారుతాయి. ఒక్కోసారి తలకిందులవుతాయి. ముఖ్యంగా సినిమాపరిశ్రమలో విడాకుల వ్యవహారాలు చాలానే ఉన్నాయి. అందులో కమలహాసన్, సారికల ఎపిసోడ్ కూడా ఉంది. వారి కూతురే శృతిహాసన్. కమల్‌హాసన్ కుమార్తెగా ఇండస్ట్రీక్రి పరిచయమై తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి శ్రుతి హాసన్ సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ తాను ఎప్పుడూ దాన్ని దృష్టిలో పెట్టుకోలేదని తాజాగా వెల్లడించారు. ఇండస్ట్రీక్రి రావడానికి ముందు ఎన్నో విషయాలు తెలుసుకున్నట్లు తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి తన చిన్ననాటి విషయాలు పంచుకున్నారు. తన తల్లిదండ్రులు విడాకులు తీసుకున్న సమయంలోనే తాను జీవిత పాఠం నేర్చుకున్నట్లు చెప్పారు. తాను ఇండస్ట్రీక్రి రావడానికి ముందు నా జీవితంలో ఏం జరిగిందో చాలామందికి తెలియదు. నా తల్లిదండ్రులు విడిపోవడం నన్ను ఎంతో బాధించింది. వారిద్దరూ విడిపోయాక నేను అమ్మతో ఉన్నాను. అప్పటివరకు ఉన్న జీవితం ఒక్కసారిగా మారిపోయింది. చెన్నై నుంచి ముంబయి వచ్చేశాం. విలాసవంతమైన జీవితం దూరమైంది. అప్పటివరకూ మెర్సిడెస్ బెంజ్ కారులో తిరిగిన నేను లోకల్ ట్రైన్‌లో ప్రయాణించాను. రెండు రకాల జీవితాలు చూశాను. ఇండస్ట్రీక్రి వచ్చాక నాన్నతో ఎక్కువగా ఉంటున్నాను. విదేశాల్లో సంగీతం నేర్చుకున్నాను. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాను. స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో జీవిస్తున్నాను‘ అని చెప్పారు. శ్రుతిహాసన్ తల్లిదండ్రులు కమల్ హాసన్ , సారిక 2004లో విడిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం శ్రుతి ’కూలీ’ సినిమాలో నటిస్తున్నారు. రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దీన్ని రూపొందిస్తున్నారు. నాగార్జున, ఉపేంద్ర తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. బంగారం స్మగ్లింగ్ అంశంతో ముడిపడి ఉన్న యాక్షన్ కథాంశంతో ఇది ముస్తాబవుతోంది. ఆగస్టు 14న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది.

# రామ్ చరణ్ మైనపు విగ్రహం లాంచ్‌కి టైమ్ ఫిక్స్.. ఎక్కడ అంటే..!



చిరంజీవి తనయుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఒక్కో మెట్టు ఎక్కుతూ గ్లోబల్ స్టార్‌గా మారాడు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతో రామ్ చరణ్ క్రేజ్ మరింతగా పెరిగింది. ఇప్పుడు బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది అనే సినిమా చేస్తున్నాడు చెర్రీ. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బడా విజయం సాధించడం ఖాయం అని అంటున్నారు. ఇందుకు కారణం ఇటీవల పెద్ది గ్లింప్స్ రిలీజ్ కాగా, ఈ టీజర్ మూవీపై భారీ అంచనాలు పెంచింది. గ్లింప్స్ లో ప్రతి షాట్ కూడా అభిమానుల మనసులని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సినిమా రామ్ చరణ్ కెరీర్‌లోనే బెస్ట్ మూవీ కావడం ఖాయం అని అంటున్నారు.